తెలుగు డైలీ డిజిటల్

# సిరి

...People Voice | www.siridaily.com

ఆదివారం, జనవరి 12, 2025 | సంపుటి-1 సంచిక-32 పేజీలు - 14

The Largest Readers Local Digital




తెలుగు డైలీ డిజిటల్
# సిరి
...People Voice | www.siridaily.com
ఆదివారం, జనవరి 12, 2025 | సంపుటి-1 సంచిక-32 పేజీలు - 2
The Largest Readers Local Digital



# ప్రాణాలు తీసిన ఈత సరదా!

## నీట మునిగి ఐదురుగు యువకులు మృతి

- కొండపోచమ్మసాగర్ డ్యాంలో ఘటన
- నీటిలో దిగి సెల్ఫీ తీసుకుంటుండగా ప్రమాదం
- ఐదుగురు దుర్మరణం
- ప్రాణాలతో బయటపడ్డ ఇద్దరు
- గజ ఈతగాళ్ళతో శవాల వెలికితీత
- కన్నీరుమున్నీరైన కుటుంబీకులు
- పర్యవేక్షించిన సిద్దిపేట కమిషనర్ అనూరాధ
- ప్రమాదాలు జరుగుతున్నా పెంచని బందోబస్తు

13

సెల్ఫీ మోజు ఐదుగురి యువకుల ప్రాణాలను నీట ముంచింది.. మృతుల కుటుంబాల్లో తీరని విషాదాన్ని నింపింది.. చనిపోయిన వారిలో ఇద్దరు మినహా.. ముగ్గురు మైనర్లు కావడం గమనార్హం. ఈ ఘటన సిద్దిపేట జిల్లా మర్కూక్ మండలంలో ఉన్న కొండపోచమ్మ డ్యాంలో శనివారం చోటు చేసుకుంది. ఈ ఘటనలో ఐదుగురు మృతి చెందగా, ఇద్దరు ప్రాణాలతో బయటపడ్డారు.

- సిద్దిపేట ప్రతినిధి, (సిరిన్యూస్)




# కేసీఆర్ అంటే చాలా ఇష్టం

## 100 మంది యువకులతో కలిసి కేసీఆర్ దగ్గరికి పాదయాత్రగా వెళ్తా



- గ్రౌండ్ లెవెల్ సమస్యలను వివరిస్తా
- పార్టీ కోసం నేను హార్డ్ వర్క్ చేస్తున్నా
- ప్రశ్నించే యువ గొంతుక నాది
- ఆ ఉక్కు గుండెను ఒకసారి అత్తుకోవాలని ఉంది
- స్థానిక సంస్థల్లో మండల పరిషత్‌కు పోటీ చేయాలనుకుంటున్నా
- స్థానిక సంస్థల ఎన్నికల్లో విజయం బీఆర్ఎస్‌దే
- సిరి న్యూస్‌తో ముఖాముఖిలో మేదపల్లి మాజీ సర్పంచ్ పరమేశ్వర్ పాటిల్


వివరాలు 3లో

## అల్ప్రాజోలం డ్రగ్ తయారీ ముఠా అరెస్టు

- రూ. 60 కోట్ల విలువ గల ఆల్ప్రాజోలం, ఆల్ప్రాజోలేతర ఆస్తులు గుర్తింపు
- పోలీసుల అదుపులో నిందితులు
- జిల్లా ఎస్పీ చెన్నూరి రూపేష్




12



# ఊరు విడిచిన ఊర పిచ్చుకలు!

- కనుమరుగైన ఆత్మీయ నేస్తాలు
- పల్లెల్లో వినిపించని కిచకిచలు
- మనుగడకు శాపంగా మారిన టెక్నాలజీ
- స్పందించకుంటే అంతరించిపోనున్న పక్షిజాతి

సిరి సండే స్పెషల్

14

సాంకేతిక పరిజ్ఞానం, ఆధునిక పోకడలతో అంతరిస్తున్న పక్షిజాతులు ఊర పిచ్చుకలు. ఒకప్పుడు పల్లెలో కిచకిచమంటూ సందడి చేసిన ఈ చిరు పక్షులు ఇప్పుడు ఊర్లను విడిచి పోతున్నాయి.. ప్రతీ రైతు ఇంట్లో కాపురం ఉన్న ఈ పిచ్చుకలు నేటి తరం పిల్లలకు తెలియకపోవచ్చు. పిచ్చుకలు ఎక్కువగా ఉన్నాయంటే ఆ ఇల్లు పాడి పంటలతో తులతూగు తుందని భావించేవారు. పల్లెలు సైతం ఆధునిక పోకడలతో పట్టణాలతో పోటీ పడుతూ కాంక్రీట్ జంగిల్లుగా మారుతుండటంతో పిచ్చుకలకు నిలువ నీడ లేక దారి తప్పుతున్నాయి.

రామారావు యాదగిరి (రామాయంపేట-సిరిన్యూస్)



## అర్హులకు సంక్షేమం పథకాలు అందాలి

- ఈనెల 20 వరకు అర్హుల జాబితా పూర్తి చేయాలి
- జిల్లా అధికారుల సమీక్షా సమావేశంలో కలెక్టర్ రాహుల్ రాజ్

13




# కేసీఆర్ అంటే చాలా ఇష్టం



## 100 మంది యువకులతో కలిసి కేసీఆర్ దగ్గరికి పాదయాత్రగా వెళ్తా

- గ్రౌండ్ లెవెల్ సమస్యలను వివరిస్తా
- పార్టీ కోసం నేను హార్డ్ వర్క్ చేస్తున్నా
- ప్రశ్నించే యువ గొంతుక నాది
- ఆ ఉక్కు గుండెను ఒకసారి అత్తుకోవాలని ఉంది
- స్థానిక సంస్థల్లో మండల పరిషత్‌కు పోటీ చేయాలనుకుంటున్నా
- స్థానిక సంస్థల ఎన్నికల్లో విజయం బీఆర్ఎస్‌దే
- సిరి న్యూస్‌తో ముఖాముఖిలో మేదపల్లి మాజీ సర్పంచ్ పరమేశ్వర్ పాటిల్

**తెలంగాణ జాగృతి ద్వారా వెలుగులోకి వచ్చి ఆ తర్వాత బీఆర్ ఎస్ పార్టీలో చేరి సర్పంచ్‌నయ్యాను. సర్పంచ్ గ్రామాన్ని ఎంతో అభివృద్ధి చేశా. నాకు కేసీఆర్ అంటే చాలా ఇష్టం. నేను ఆయన ద్వారా ప్రేరణ పొందుతాను. ప్రతిపక్ష నాయకుడిగా అధికారపార్టీ తప్పిదాలను ఎండగట్టడం నాబాధ్యత. అందుకే సామాజిక మాధ్యమాల ద్వారా ప్రజా సమస్యలను లేవనెత్తుతాను. అవకాశమిస్తే ఈసారి స్థానిక సంస్థల ఎన్నికల్లో మండల పరిషత్‌కు పోటీ చేయాలనుకుంటున్నాను. పోటీచేస్తే తప్పకుండా విజయం సాధిస్తాను అని సిరి న్యూస్ ప్రతినిధితో మేదపలి మాజీ సర్పంచ్ పరమేశ్వర్ పాటిల్ పలు ఆసక్తి విషయాలను పంచుకున్నారు.**

ఝరాసంగం జనవరి 11 (సిరి న్యూస్)

### సిరి ప్రతినిధిః మీ రాజకీయ ప్రస్థానం ఎలా మొదలైంది?

**పరమేశ్వర్ పాటిల్ః** తెలంగాణ జాగృతి ద్వారా మండలంలో పలు సామాజిక సేవ కార్యక్రమాలు చేస్తూ రాష్ట్ర నాయకుడు ప్రస్తుత ఉమ్మడి మెదక్ జిల్లా డీసీఎంఎస్ చైర్మన్ శివకుమార్ రాజకీయంలోకి రావడం జరిగింది.

### సిరి ప్రతినిధిః మీరు గ్రామ సర్పంచ్‌గా మీరు చేసిన అభివృద్ధి వివరాలు, మీకు సంతృప్తినిచ్చిని అంశం చెబుతారా?

**పరమేశ్వర్ పాటిల్ః** గ్రామంలో గత 40 సంవత్సరాలుగా అభివృద్ధికి నోచుకోని బీసీ కాలనీలో 20 లక్షలతో సిసి రోడ్లు నిర్మించాను. గ్రామ ప్రజలకు సంతోషానికి కారణమయ్యాను. గ్రామంలో అపరిశుభ్రవ ాతావరణం లేకుండా స్వచ్ఛతకు అధిక ప్రాధాన్యత ఇచ్చాను. గ్రామంలో హరితహారంలో భాగంగా మొక్కలు విరివిగా నాటించాను. మన ఊరుమన బడిలో భాగంగా రూ.15లక్షల వ్యయంతో పాఠశాలను ఆధునీకరించాను. పలు అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టాను. నాకు సంతృప్తినిచ్చే విషయానికొస్తే గ్రామంలో ఆడబిడ్డ పుడితే 1,111 ఒక కేజీ స్వీట్ ఇవ్వడం, మండల కేంద్రం నుండి గ్రామానికి వచ్చే రోడ్డుకు ఇరువైపులా పచ్చని మొక్కలను నాటించడం.

### సిరి ప్రతినిధిః ఈసారి సానిక ఎన్నికల్లో మరో పర్యాయం పోటీ చేస్తున్నారా..?

**పరమేశ్వర్ పాటిల్ః** పార్టీ అవకాశమిస్తే మండల పరిషత్‌కు పోటీ చేయాలనుకుంటున్నాను. ఇప్పటివరకు గ్రామాభివృద్ధికి పాటుపడ్డ నేను మండలాభివృద్ధికి కృషి చేయాలనుకుంటున్నాను.

### సిరి ప్రతినిధిః బీఆర్ఎస్ పార్టీలో మీకు ప్రాధాన్యత ఎలా ఉంది?

**పరమేశ్వర్ పాటిల్ః** బిఆర్ఎస్ పార్టీలో అత్యంత ప్రాధాన్యత ఉంది. కార్యకర్తలు కూడా నా నాయకత్వమంటే చాలా ఇష్టపడతారు. పార్టీలో జిల్లా, రాష్ట్రస్థాయి నాయకులు కూడా నాకు గౌరవం ఇస్తారు.

### సిరి ప్రతినిధిః మీ భవిష్యత్ కార్యాచరణ ఏంటి?

**పరమేశ్వర్ పాటిల్ః** మా ఎమ్మెల్యే మాణిక్ రావు, డీసీఎంఎస్ ఛైర్మన్ శివకుమార్‌ల అనుమతితో 100మంది యువకులతో పాదయాత్రగా బయిలుదేరి కేసీఆర్ దగ్గరకు వెళ్లాలనుకుంటున్నాను. గ్రామంలో, మండలంలో అధికార పార్టీ తప్పిదాలను, ఇక్కడి ప్రజల సమస్యలను కేసీఆర్‌గారికి వివరిస్తారు. గ్రౌండ్ లెవెల్ సమస్యలను నా వంతుగా వారికి వివరిస్తాను.వారి సూచనలు, సలహాలు మేరకు ముందుకు పోతా.

### సిరి ప్రతినిధిః కెసిఆర్ ను అసలు ఎందుకు కలవాలి అనుకుంటున్నారు

**పరమేశ్వర్ పాటిల్ః** నాకు కేసీఆర్ పై ఎనలేని గౌరవం ఉంది. ఎంతోమంది మేధావులు తెలంగాణ రాష్ట్రం కోసం పోరాడి కొందరు రాజకీయ ఒత్తిళ్లకు తలొంగి సాధించలేని రాష్ట్రాన్ని కేవలం కేసీఆర్ తన నాయకత్వంతో మొక్కవీని దీక్షతో సకలజనులను ఏకం చేసి పోరాటం చేసి ప్రత్యేక రాష్ట్రాన్ని సాధించారు. తెలంగాణ రాష్ట్రం సాధించిన గొప్ప వ్యక్తిగానే గాక.. తెలంగాణ రాష్ట్ర తొలి ముఖ్యమంత్రిగా కెసిఆర్ చేసిన ప్రజా సంక్షేమ కార్యక్రమాలు, అభివృద్ధి కార్యక్రమాలు నాకు ప్రేరణ నిచ్చాయి. ఆయన్ను కలిస్తే మరింత ఉత్తేజం, ప్రేరణ కలుగుతాయి..అందుకే కలవాలనుకుంటున్నాను.

### సిరి ప్రతినిధిః మీరు ఎప్పుడు అధికార పార్టీపై విమర్శలు చేస్తుంటారు ఎందుకు?

**పరమేశ్వర్ పాటిల్ః** బీఆర్ఎస్ పార్టీ ఇప్పుడు ప్రతిపక్షంలో ఉంది. అందుకే అధికార పార్టీ ప్రభుత్వ తప్పిదాలను ఎండగట్టడం నా బాధ్యత. కేసీఆర్ ఎప్పుడూ ప్రజలకు మంచి చేయాలనే కోరుకున్నారు. ఆయన మార్గంలోనే నేను నడుస్తున్నాను. ఒక ప్రజానాయకుడిగా ప్రజలకు మంచి చేయడం నా బాధ్యత. ప్రజలకు అండగా ఉంటా. ప్రజలకు కష్టమొస్తే ముందుంటా. ప్రజలకు ప్రభుత్వం ద్వారా రావాల్సిన సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాల కోసం ప్రతిపక్షంగా నా బాధ్యతగా పోరాడుతా. మా మండల పార్టీ అధ్యక్షుల సలహా సూచనల ద్వారా మా వంతు గొంతు నేను ఎప్పటికప్పుడు వినిపిస్తూనే ఉంటాను.

### సిరి ప్రతినిధిః స్ధానిక సంస్ధలు ఎన్నికలు రాబోతున్నాయి కదా.. మండలంలో మీ పార్టీ బలబలాలేంటి? విజయం సాధిస్తారా? మీపాత్ర ఎలా ఉండబోతుంది.

**పరమేశ్వర్ పాటిల్ః** ఝరాసంగం మండలంలో బీఆర్ఎస్ పార్టీ బలంగా ఉంది. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో పార్టీ అత్యధిక స్థానాల్లో విజయం సాధిస్తుంది. పార్టీ గెలుపుకోసం నేను శక్తి వంచన లేకుండా కృషిచేస్తా. స్థానిక సంస్థల్లో పోటీ చేసే అవకాశం వస్తే.. ఖచ్చితంగా గెలుస్తా.. రాకపోయినా పార్టీ నిలబెట్టిన అభ్యర్థుల గెలుపుకోసం కృషి చేస్తా.

### సిరి ప్రతినిధిః రాష్ట్రంలో కాంగ్రెస్‌పార్టీ పాలన ఎలా ఉంది?

**పరమేశ్వర్ పాటిల్ః** ఎన్నికల్లో ఇచ్చిన వాగ్దానాలు సంవత్సరం గడుస్తున్న ఏ ఒక్కటి పూర్తిగా నెరవేరనే లేదు. ఒక్కపక్క రైతులు మరోపక్క మహిళలు విద్యార్థులు నిరుద్యోగులు ఎక్కడికక్కడ నిరుత్సాహ పడుతున్నారు. తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఏ మనిషిని కదిలించినా ఎందుకు కేసీఆర్ ను ఓడించుకున్నాం అని మనో ఆవేదన చెందుతున్నారు.100 మంది రైతులకు గాను 25 మందికి రైతు రుణమాఫీ చేసి 100% పూర్తి చేశాను అంటున్నారు. రైతు భరోసా ఎకరాకు రూ.15000 అని చెప్పి వస్తున్న వాటికే ఎగనామం పెడుతున్నారు. ఇప్పటికే మూడుసార్లు రావలసిన రైతుబంధు రానే రాలేదు.

### సిరి ప్రతినిధిః మీరు ఎప్పుడూ సామాజిక మాధ్యమాలలో యాక్టివ్ ఉంటారు ఎందుకు?

**పరమేశ్వర్ పాటిల్ః** సామాజిక మాధ్యమాల ద్వారానే ప్రజల సమస్యలు వెలుగులోకి వస్తాయి. వారి సమస్యలు అధికారులకు, ప్రజాప్రతినిధులకు చేరాలంటే పత్రికలు, మీడియా ఛానళ్లు, సోషల్ మీడియా ద్వారానే సాధ్యమవుతుంది. అందుకే నేను ప్రతిపక్ష యువ నాయకుడిగా పత్రిక , ఇతర మాధ్యమాల ద్వారా అధికారపక్ష తప్పిదాలను ఎప్పటికప్పుడు ఎండగడుతుంటాను.

# యువత వివేకానందుడు చూపిన మార్గంలో నడవాలి

- తెలంగాణ యువజన సంఘాల ఆధ్వర్యంలో ర్యాలీ
- పాల్గొన్న యువజన సంఘం తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ కూనవేణు




**సంగారెడ్డి, జనవరి 11 ( సిరి న్యూస్ ):** వివేకానంద జయంతి వేడుకలు పురస్కరించు కొని శనివారం యువజన సంఘం తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ కున వేణు గోపాలకృష్ణ , నిర్వహించిన వివేకానంద జయంతి వేడుకలను పురస్కరించుకొని సంగారెడ్డి లోని ఐబి ఆవరణలో ఇట్టి కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో సంగారెడ్డి పాత బస్టాండ్ దగ్గర్లో ఉన్న అంబేద్కర్ విగ్రహం నుండి మొదలుకొని సంగారెడ్డి లోని కొత్త బస్టాండు తర్వాత ఉన్న ఐబి ఆవరణలో ఇట్టి కార్యక్రమం జరపడం జరిగింది ఈ కార్యక్రమంలో తెలంగాణ కల్లుగీత కార్మిక సంఘం సంగారెడ్డి జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ ర్యాలీలో పాల్గొని ఇట్టి కార్యక్రమానికి హాజరు కావడం జరిగింది. ఈ కార్యక్రమంలో డాక్టర్ కునా వేణు గోపాలకృష్ణ, షీల్డ్ బహుకరించి సత్కరించడం జరిగింది.

## ఘనంగా ముందస్తు సంక్రాంతి సంబరాలు

**అందోల్, జనవరి 11( సిరి న్యూ స్):** అందోల్ లోని జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో ముందస్తు సంక్రాంతి సంబరాల ను ఘనంగా నిర్వహించాథరు. ఈ సంబరాల్లో విద్యార్థినిలు జెల్ల దీక్షిత, ప్రశాంతి, తనుశ్రీ, గాయ త్రి, మనస్విని పాల్గొని పండగల యొక్క .సంక్రాంతి యొక్క ఆవశ్యకత తెలిపారు. పాఠశాల ప్రిన్సిపల్ రాధాబాయ్ మాట్లాడుతూ పండగలు పిల్లలకు ఆనందాన్ని కలిగించటమే కాకుండా ముందస్తు తరాలకు పండగల యొక్క ఆవశ్యకతను తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల విద్యార్థినిలు సంక్రాంతి సంబంధించిన ముగ్గులు వేసి అందర్నీ మెప్పించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయునిలు రాధిక, మాధవి, లావణ్య, నజీన్, పద్మజ, సువర్ణ, సుశీల, ఫారెద్, తదితరులు పాల్గొన్నారు.



## సెయింట్ పీటర్స్ పాఠశాలలో సంక్రాంతి సంబురాలు

**సంగారెడ్డి, జనవరి 11 ( సిరి న్యూస్):** సంగారెడ్డి పట్టణంలోని సెయింట్ పీటర్స్ పాఠశాలలో సంక్రాంతి వేడుకలు ఉత్సాహంగా జరిగాయి. విద్యార్థుల సాంప్రదాయ నృత్యాలతో వేడుకలు ప్రారంభించారు. ముచ్చటైన ముగ్గులతో, చిరునవ్వుల చిందించే వదనంతో చిన్నారులు పతంగులను చేసి పాఠశాల ఆవరణలో అలంకరించారు. ప్రతి తరగతి ముందు చక్కని రంగవల్లులతో చూడ ముచ్చటైన ముగ్గులు వేసి పండుగ పట్ల వారి ఆసక్తిని తెలిపారు. విద్యార్థులకు భిన్నత్వంలో ఏకత్వంచాటే మన భారతీయ సంస్కృతి సంప్రదాయాలు విద్యార్థులకు తెలియజేయాలనే ముఖ్య ఉద్దేశంతో పాఠశాల చెర్మెన్ ఈదర ఆంథోనీ రెడ్డి, ప్రధాన ఉపాధ్యాయులు రవి కుమార్ రెడ్డి సంక్రాంతి సంబురాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు.




## నూతన ఫార్మేషన్ రోడ్డు పనుల పరిశీలన



**నారాయణఖేడ్, జనవరి 11 (సిరి న్యూస్):** నారాయణఖేడ్ పట్టణానికి రింగు రోడుగా భావి స్తున్న చంద్ ఖాన్ పల్లి, చౌరస్తా హనుమరెడ్డి మహారాజ్ సమాధి నుండి రాజన్న దాబా కంగి టి రోడ్డును కలిపే బైపాస్ నూతన ఫార్మేషన్ రోడ్డును నారాయణఖేడ్ ఎమ్మెల్యే పట్లోళ్ల సంజీవరెడ్డి, శంకుస్థాపన చేసిన సంగతి తెలిసిందే నేడు ఆ రోడ్డు నూతన ఫార్మేషన్ పనులను మున్సిపల్ కమిషనర్ జగ్జీవన్ పరిశీలించారు. వీరితో పాటు నారాయణఖేడ్ కు చెందిన మాజీ ఎంపీటీసీలు పండరి రెడ్డి, రామకృష్ణలు ఉన్నారు. ఈ కార్యక్రమంలో వారితో పాటు శంకర్ నాయక్,మరియు కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులతో కలిసి పరిశీలించారు.

## దేవాలయ నిర్మాణానికి రూ.10వేలు విరాళం



**శివంపేట్ జనవరి 11 (సిరి న్యూస్):** జిల్లాలోనే అతి పెద్ద ఆధ్యాత్మిక కేంద్రంగా విరాజిల్లబోతున్న మండలంలోని గూడూరు గ్రామంలో శ్రీ గురుపీఠం ఫౌండర్ అండ్ చైర్మన్, హైకోర్టు న్యాయవాది జిన్నారం పెద్దగోని శివకుమార్ గౌడ్, రమాదేవి దంపతుల ఆధ్వ ర్యంలో నూతనంగా నిర్మితమవుతున్న శ్రీగురుపీఠం నిర్మాణంలో భాగంగా తనవంతు సహకారంగా గూడూరు గ్రామానికి చెందిన అరగొండ నారాయణ, కిష్టమ్మ దంపతుల కుమారుడు అభిలాష్ 10 వేల రూపాయల విరాళాన్ని శ్రీగురు పీఠం ట్రస్ట్ కు అందజేశారు. ట్రస్ట్ చైర్మన్ శివకుమార్ గౌడ్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ కూడ ఆధ్యాత్మికతను కలిగి ఉండాలన్నారు. ఆర్థిక సహకారం అందించిన అరగొండ అభిలాష్ కుటుంబానికి దైవం ఆశీస్సులుండాలన్నారు.

## పండుగలు గ్రామాలలో ఉత్సాహంగా జరుపుకోవాలి

### అందుకోసమే పిపిఎల్ నిర్వహిస్తున్నాం: రవితేజరెడ్డి




**కొల్చారం, జనవరి 11 (సిరి న్యూస్):** పండుగలు గ్రామాలలో ఉత్సాహంగా జరుపుకోవాలి. అందుకే పైతర ప్రీమియర్ లీగ్ నిర్వహిస్తున్నట్లు యూత్ ఐకాన్ రవితేజ రెడ్డి అన్నారు. శనివారం నాడు క్రీడలను ప్రారంభించారు. క్రీడా ప్రాంగణానికి టి పి సి సీ.సుమన్న గారి రవీందర్ రెడ్డి సహకరించగా 11 నుండి 14 వరకు క్రీడలు నిర్వహిస్తున్నామని నాలుగు జట్లు తెలపడడం జరుగుతుందని వీరందరికీ స్పాన్సర్ గా సమరసింహారెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, ఆదాము, మాజీ సర్పంచ్. సహాయ సహకారాలతో పైతారా ప్రీమియం లీగ్ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. మొదటి బహుమతి గెలిచిన వారికి 20000 నగదు ట్రోఫీ రెండవ జట్టుకు పదివేల రూపాయలు ట్రూఫీలను అందజేయున్నట్లు రవితేజ రెడ్డి అన్నారు. ఆఖరి రోజున 14.నథు నర్సాపూర్ ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి గారి చేతుల మీదుగా గెలిచిన విజేతలకు బహుమతులను ప్రధానం చేయనున్నట్లు తెలిపారు. లక్ష్మణ్ గౌడ్ నరేష్ గౌడ్ రణవీర్ పాల్గొన్నారు.



# హత్నూర యువతకు వివేకానందుడే స్ఫూర్తి

- మినీ స్టేడియాన్ని ప్రారంభించిన యువకులు
- సంక్రాంతి సందర్భంగా హత్నూర క్రికెట్ లీగ్ మూడో సీజన్ ప్రారంభం

## రెండు పర్యాయాలు క్రికెట్ లీగ్, ఒకసారి వాలీబాల్ లీగ్ పోటీల నిర్వహణ

- ఐక్యతతోనే విజయం సాధించవచ్చన్నదే వారి నినాదం
- హత్నూర క్లబ్ ఆధ్వర్యంలో కార్యక్రమాలు

సిరి న్యూస్ ప్రత్యేక కథనం



**హత్నూర, జనవరి 11 సిరి న్యూస్ :** "ఇనుప నరాలు, ఉక్కు కండరాలున్న వంద మంది యువకులను ఇస్తే ఈ దేశాన్ని మార్చి చూపిస్తాను" అన్న ద్రష్ట స్వామి వివేకానంద. ఈ దేశ భవిష్యత్తు తీర్చిదిద్దే శక్తి యువతరం చేతుల్లోనే ఉందని నూరేళ్ల క్రితమే గుర్తించి, బాహాటంగా ఆనాడే చాటిన దార్శనికత ఆయనది. సృజనాత్మక మనోవీక్షణ ప్రక్రియకు ప్రాణం పోసి, దానిని విశ్వవ్యాప్త ప్రాచుర్యం కల్పించిన స్ఫూర్తి ప్రదాతలను పేర్కొనవలసి వస్తే ముందుగా చెప్పాల్సిన పేరు నిస్సందేహంగా స్వామి వివేకానందుడిదే. ఆధునిక భారతదేశం ప్రపంచంలోనే ఒక మహత్తర శక్తిగా ఎదగడానికి ఆయన జీవించి ఉన్న కొద్దికాలంలోనే పటిష్టమైన పునాదులు వేశారు. భారతీయ యువతరంలో చైతన్యం నింపడానికి, ఆత్మ విశ్వాసం కలిగించడానికి ఆయన తన జీవితమంతా కృషి చేశారు. ఆలోచన పటిమ, నిర్ణయ సామర్థ్యం, వెనుదిరగని ఆచరణ, ధైర్యంతో ఫలితాలను స్వీకరించగలిగే ధీరత్వాన్ని యువకుల హృదయాల్లో ప్రతిష్ఠించడానికి వివేకానంద ఎంతగానో ప్రయత్నించారు. భావి భారతీయ తరాలకు ఎన్నటికీ తరగని కార్యదక్షత, స్ఫూర్తిని అందజేయడం కోసం ఆయన అలుపెరగని పరిశ్రమ చేశారు.ఏ దేశంలోనైనా మంచి మార్పు రావడానికి ఏళ్ల తరబడి శ్రమించాల్సిన అవసరంలేదని, యువజనులంతా మనస్ఫూర్తిగా కలిసికట్టుగా పరిశ్రమిస్తే కొద్ది రోజుల్లోనే మార్పు సాధ్యమౌతుందని వివేకానందుని భావన.ఆయన తన ప్రసంగాలతో, పుస్తకాలతో, సూక్తులతో యువతరాన్ని ఉత్తేజపరిచి, దిశానిర్దేశం చేశారు. నేడు వివేకానందుని 162వ జయంతి సందర్భంగా వివేకానందుని స్ఫూర్తిగా తీసుకొని ఆయనబాటలో పయనిస్తూ గ్రామంలోని యువతను ఒక వేదిక పైకి తీసుకురావాలని గత సంవత్సర కాలంగా హత్నూర స్పోర్ట్స్ క్లబ్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న కార్యక్రమాలపై సిరి న్యూస్ ప్రత్యేక కథనం..

గ్రామ స్థాయిలోని ఉన్నటువంటి యువతలో క్రీడల పట్ల ఆసక్తిని పెంపొందించడానికి వారిలో మానసికంగా , శారీరకంగా దృఢంగా ఉండాలంటే ఎలాంటి పరిస్థితుల్లో ఒత్తిడి ఎదురుకోవడానికి క్రీడలు దోహదపడుతాయి అనే ఉద్దేశంతో గ్రామంలోని యువతను ఒక వేదిక పైకి తీసుకురావాలని గత సంవత్సర కాలంగా హత్నూర స్పోర్ట్స్ క్లబ్ ఆధ్వర్యంలో అనేక కార్యక్రమాలు చేపడుతున్నారు. గ్రామంలోని పూర్వ క్రీడాకారుల స్ఫూర్తితో యువ క్రీడాకారులకు రెండు పర్యాయాలు హత్నూర క్రికెట్ లీగ్, ఒక పర్యాయం హత్నూర వాలీబాల్ లీగ్ నిర్వహించడం జరిగింది. గ్రామ పెద్దలు, గ్రామంలోని రాజకీయ నాయకులు వివిధ సంఘ నాయకులు, యువత గ్రామంలోని క్రీడాకారులందరి సహకారంతో ఎలాంటి రాజకీయ ఒత్తిడి లేకుండా అందరం క్రీడాభివృద్ధి కోసం ఎన్నో రోజులుగా కలలుకంటున్న మినీ స్టేడియం పనులను ప్రారంభించడం జరిగింది. ముఖ్యంగా దీనికి అధికారులు , గ్రామ పెద్దల సహకారం మరువలేనిది. గ్రామంలోని యువకుల క్రీడల అభివృద్ధి కోసం సహకారం అందిస్తున్న ప్రతి ఒక్కరికి హత్నూర స్పోర్ట్స్ క్లబ్ ఎప్పుడు రుణపడి ఉంటుంది. మినీ స్టేడియంలో ప్రస్తుతం గ్రామంలోని అందరి ఆర్థిక సహకారంతో గ్రౌండ్ చదును చేసుకొని ఈ సంక్రాంతికి 11 వ తేదీ నుండి హత్నూర క్రికెట్ లీగ్ మూడో సీజన్ ప్రారంభించడం జరుగుతుంది. ఇందులో హత్నూర గ్రామ 8 జట్లు పాల్గొననున్నాయి. ప్రతిరోజు అన్ని జట్లు సీరియస్ గా ప్రాక్టీసు చేస్తూ సిద్ధంగా ఉన్నాయి.భవిష్యత్తులో స్పోర్ట్స్ క్లబ్ ఆధ్వర్యంలో వినూత్న కార్యక్రమాలు చేయడానికి సిద్ధంగా ఉన్నారని తెలపడం జరిగింది. %ఎఱష్‌శీతీఎ ఘ్ుతీం ఎఱష్ట బఅఱ్ఎ% అనే నినాదంతో గ్రామ యువతలో ఐక్యత నింపుతూ ముందుకు దుసుకువెళ్తున్నారు.





# లబ్ధిదారుల ఎంపికలో పారదర్శకత పాటించాలి

- ఈ నెల 21 నుండి 24 వరకు గ్రామ, వార్డు సభల నిర్వహణకు పక్కాగా నిర్వహించాలి
- అధికారులకు కలెక్టర్ క్రాంతి వల్లూరు దిశానిర్దేశం



**సంగారెడ్డి, జనవరి 11 (సిరి న్యూస్):** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేయనున్న రైతు భరోసా, ఇందిరమ్మ ఇళ్లు, కొత్త రేషన్ కార్డుల జారీ, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకాలకు సంబంధించి ఈ నెల 21 నుండి 24 వరకు పంచాయతీల పరిధిలో గ్రామ సభలను, మున్సిపల్ పట్టణాలలో వార్డు సభలను పక్కాగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు అధికారులను ఆదేశించారు. గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని ఈ నెల 26 నుండి పై పథకాలను అమలు చేయాలని ప్రభుత్వం సంకల్పించిన నేపథ్యంలో, చేపట్టాల్సిన చర్యలపై సంబంధిత శాఖల అధికారులకు కలెక్టర్ శనివారం ఐసీసీ మినీ సమావేశమందిరంలో సమావేశం ఏర్పాటు చేసి దిశ నిర్దేశం చేశారు.

సాగు భూమిలేని వ్యవసాయ కూలీ కుటుంబాలకు సాలీనా 12 వేల రూపాయలు అందించేందుకు ఉద్దేశించిన ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకానికి సంబంధించి ప్రభుత్వ మార్గదర్శకాలకు అనుగుణంగా జిల్లాలో అర్హత కలిగిన కుటుంబాలను గుర్తించాలన్నారు. 2023-24 సంవత్సరంలో కనీసం 20 రోజుల పాటు ఉపాధి హామీ పనులు చేసిన వ్యవసాయ కూలీ కుటుంబాలు ఆత్మీయ భరోసా పథకానికి అర్హులని కలెక్టర్ సూచించారు. లబ్దిదారుల గుర్తింపులో ఎంపీడీవోలు, ఏపీవోలు క్రియాశీలక పాత్ర పోషించాలన్నారు. కొత్త ఆహార భద్రత (రేషన్) కార్డులు జారీ చేసే విషయంలోనూ క్షేత్రస్థాయి పరిశీలన జరపాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ప్రభుత్వ నిబంధనలకు లోబడి తలసరి ఆదాయం, భూమి కలిగి ఉన్న కుటుంబాలకు కొత్త రేషన్ కార్డులను అందించడమే కాకుండా, పాత కార్డులలో మార్పులు చేర్పులను సైతం చేపట్టాల్సి ఉంటుందని తెలిపారు. అయితే ఎక్కడ కూడా డూప్లికేట్, డబుల్ రేషన్ కార్డులు జారీ కాకుండా పకడ్బందీ పరిశీలన చేయాలని సూచించారు. ఇందిరమ్మ ఇళ్ల పథకానికి సంబంధించి కూడా ప్రభుత్వ మార్గదర్శకాలకు అనుగుణంగా వ్యవహరించాలని అన్నారు. ఇందిరమ్మ ఇండ్లు సర్వే వేగవంతం చేయాలన్నారు. అసంపూర్తిగా మిగిలి ఉన్న, టు బిహెచ్కె పనులు త్వరితగతిన పూర్తిచేసే విధంగా కాంట్రాక్టర్లతో మాట్లాడి పూర్తి చేయించాలన్నారు. ప్రతి గ్రామ పంచాయతీలో లబ్ధిదారు వివరాలు ఫ్లెక్సీ ఏర్పాటు చేసి ప్రదర్శించాలన్నారు. నిజమైన లబ్ధిదారులు ఎంపికలు పారదర్శకత పాటించాలన్నారు. గ్రామ సభలలో ఇందిరమ్మ కమిటీల ప్రతినిధులు పాల్గొనేలా చూడాలన్నారు. విమర్శలకు ఆస్కారం లేకుండా అర్హులైన వారికి లబ్ధి చేకూరేలా చొరవ చూపాలన్నారు. ఎట్టి పరిస్థితుల్లోనూ క్షేత్రస్థాయి పరిశీలన ప్రక్రియను, గ్రామ సభలను నిర్దేశిత గడువులోపు పూర్తి చేయాలని కలెక్టర్ ఆదేశించారు. క్షేత్రస్థాయి సందర్భంగా సేకరించిన వివరాలను, గ్రామ సభలో చేసిన తీర్మానాలను జాగ్రత్తగా భద్రపరచాలని సూచించారు. గ్రామ సభల నిర్వహణకు కనీసం రెండు రోజుల ముందే సంబంధిత గ్రామాలు, వార్డుల ప్రజలకు ముందస్తుగా సమాచారం తెలియజేయాలని అన్నారు. అదనపు కలెక్టర్లు చంద్రశేఖర్, మాధురి, పిడి డిఆర్డిఏ జ్యోతి, జిల్లా వ్యవసాయ అధికారి శివప్రసాద్, జడ్పీ సీఈవో జానకి రెడ్డి, పిడి హౌసింగ్ ఆర్డీవోలు సంబంధిత అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

***రైతు భరోసా పథకం కింద ప్రభుత్వం పట్టా పాస్ పుస్తకాలు కలిగిన రైతులకు ఖరీఫ్, రబీ సీజన్లను కలుపుకొని ప్రతి యేటా ఎకరానికి రూ. 12,000 చొప్పున నేరుగా వారి ఖాతాలలో నగదు జమ చేయనుందని తెలిపారు. భూభారతి (ధరణి) పోర్టల్ లో నమోదైన వ్యవసాయ యోగ్యమైన భూమి విస్తీర్ణం ఆధారంగా రైతు భరోసా పథకం కింద అర్హులైన వారిని గుర్తించాలని సూచించారు. క్షేత్రస్థాయి సందర్శన జరిపి భూమి వ్యవసాయానికి యోగ్యమైనదా? కాదా? అన్నది నిర్ధారించాలని అన్నారు. మండల స్థాయిలో తహసిల్దార్, మండల వ్యవసాయ అధికారి నేతృత్వంలో కమిటీని ఏర్పాటు చేసుకోవాలని, అలాగే గ్రామస్థాయిలో వ్యవసాయ విస్తీర్ణ అధికారులు, రెవెన్యూ అధికారులతో కమిటీలను నియమించుకుని విలేజ్ మ్యాప్, గూగుల్ మ్యాప్ ఆధారంగా వ్యవసాయ యోగ్యమైన భూములను నిర్ధారించాలని కలెక్టర్ సూచించారు. ఈనెల 20వ తేదీ లోపు క్షేత్రస్థాయి సందర్శన ప్రక్రియను పూర్తి చేయాలని గడువు విధించారు. 21 నుండి 24వ తేదీ వరకు నిర్వహించే గ్రామ సభలలో వివరాలను వెల్లడిస్తూ, గ్రామ సభ ఆమోదం పొందిన మీదట సంబంధిత పోర్టల్ లో వివరాలు నమోదు చేయాలన్నారు.***

## అక్కన్నపేటలో ప్రీమియం లీగ్ క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభం

**రామాయంపేట జనవరి 11 (సిరి న్యూస్)** మెదక్ జిల్లా రామాయంపేట మండలం అక్కన్నపేట గ్రామంలో అక్కన్నపేట ప్రీమియం లీగ్ క్రికెట్ టోర్నమెంట్ యువజన కాంగ్రెస్ జిల్లా కార్యదర్శి కుమార్ సాగర్ ఆధ్వర్యంలో శనివారం రోజు ప్రారంభించడం జరిగింది. ఈ సందర్భంగా కుమార్ సాగర్ మాట్లాడుతూ గ్రామీణ క్రీడాకారులు జిల్లా స్థాయి రాష్ట్ర స్థాయి క్రికెట్ టోర్నమెంట్ లో పాల్గొని క్రికెట్ ఆడి విజేతలుగా నిలిచేందుకే వారిని ప్రోత్సహించేందుకు ఈ క్రికెట్ టోర్నమెంట్ ఈ నెల 11వ తేది నుండి 15వ తేది వరకు గ్రామంలో ఐదు రోజుల పాటు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. మొదటి రోజు కేపీఎస్ టీమ్ విజేతగా నిలిచిందని వెల్లడించారు. ఐదు రోజుల పాటు జరిగే క్రికెట్ టోర్నమెంట్ ను గ్రామీణ క్రీడాకారులు, ప్రజలు వీక్షించి విజయవంతం చేయాలని తెలిపారు.



## ఎస్ పి ఎల్ సీజన్ 5 క్రికెట్ పోటీలు ప్రారంభం



**చౌటకూర్, జనవరి 11 (సిరి న్యూస్ )** చౌటకూర్ మండలం బద్రి గూడెం గ్రామంలో సుల్తాన్పూర్ ప్రీమియర్ లీగ్ (ఎస్ పి ఎల్) సీజన్ 5 క్రికెట్ క్రీడోత్సవాలు శనివారం అట్టహాసంగా ప్రారంభమయ్యాయి వారం రోజుల పాటు కొనసాగనున్న ఈ క్రికెట్ క్రీడోత్సవాలను పుల్కల్ ఎస్సై క్రాంతి కుమార్ పాటిల్ బి ఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు పట్లోళ్ల విజయ భాస్కర్ రెడ్డి ముఖ్య అతిథులు గా హాజరై ప్రారంభించారు సుల్తాన్పూర్ గ్రామానికి చెందిన బి ఆర్ఎస్ యువనేత విభాగం మండల అధ్యక్షుడు బండ్ల విట్టాల్ రెడ్డి పట్లోళ్ల మహేందర్ రెడ్డి ఆధ్వర్యంలో మకర సంక్రాంతి పండుగ పర్వదినాన్ని పురస్కరించుకుని సుల్తాన్పూర్ ప్రీమియర్ లీగ్ ఎస్ పి ఎల్ పేరుతో ప్రతి ఏటా క్రికెట్ క్రీడోత్సవాలను నిర్వహిస్తుంటారు.

## సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కును అందజేసిన ఎమ్మెల్యే



**శివంపేట్ జనవరి 11(సిరి న్యూస్)** శివ్వంపేట మండల కేంద్రంలోని కొంతాన్ పల్లి గ్రామానికి చెందిన టీ.అంజమ్మ కి ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి మంజూరైన రూ. 51వేల చెక్కును శనివారం నర్సాపూర్ క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే సునితాలక్ష్మారెడ్డి లబ్ధిదారులకు అందజేశారు ఈ కార్యక్రమంలో పట్టణ బల్దియా ఉపాధ్యక్షులు నయీం ఉద్దీన్,సత్యంగౌడ్, షేక్ హుస్సేన్, తొంట వినయ్,సద్దాం, తాజా మాజీ సర్పంచ్ గైనిబైటి శ్రీనివాస్ గౌడ్, తాజా మాజీ ఎంపిటిసి ఆకుల ఇందిరా శ్రీనివాస్, ఎల్లమయ్య చింత స్వామి, ఉమ్లా నాయక్ పాల్గొన్నారు.





# మైనంపల్లి అనుచరుడు
# మహిపాల్ రెడ్డికి ఘన స్వాగతం



## మైనంపల్లి బర్త్‌డే సందర్భంగా గజ్వేల్‌లో క్రికెట్ టోర్నీ ప్రారంభం..

**గజ్వేల్, జనవరి 11(సిరి న్యూస్):** రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ నాయకుడు, మల్కాజ్గిరి ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు జన్మదినోత్సవాన్ని పురస్కరించుకొని శనివారం గజ్వేల్ పట్టణంలో ఎం ఎస్ ఎస్ ఓ నాయకులు ప్రశాంత్ రెడ్డి ఆధ్వర్యంలో క్రికెట్ టోర్నమెంట్ ఏర్పాటు చేశారు. ఈ టోర్నమెంట్ ప్రారంభించడానికి మైనంపల్లి ముఖ్య అనుచరుడైన రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ నాయకుడు, మనోహరాబాద్ తాజా మాజీ సర్పంచ్ చిట్కుల మహిపాల్ రెడ్డి తరలి వెళ్లారు. ఈ సందర్భంగా గజ్వేల్ నియోజకవర్గంలోని పలు గ్రామాల కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు ఆయనకు మర్యాదపూర్వకంగా స్వాగతం పలికారు. గజ్వేల్ మండలంలోని మల్ రెడ్డిపల్లి సిద్దిపేట జిల్లా యూత్ యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు అనిల్ రెడ్డి, మైలారం గ్రామంలో ధీరజిరెడ్డి , గజ్వేల్ పట్టణంలో ఎన్ ఎస్ వి ఐ రాష్ట్ర కార్యదర్శి రాచకొండ ప్రశాంత్ తదితరులు మైపాల్ రెడ్డి ని కలిసి స్వాగతం పలికారు. ఆయన వెంట మనోహరాబాద్ మండలం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మల్లారెడ్డి, మాజీ ఎంపీపీ నాయిని యాదగిరి, గజ్వేల్ టౌన్ ప్రెసిడెంట్ రాజు, గజ్వేల్ మండల్ యూత్ కాంగ్రెస్ ప్రెసిడెంట్ రాజ్ శేఖర్ రెడ్డి, సీనియర్ నాయకులు ఇక్బాల్, యూత్ కాంగ్రెస్ నాయకులు అనూఫ్ , సీనియర్ నాయకులు నర్సిమ,యూత్ కాంగ్రెస్ జిల్లా వైస్ ప్రెసిడెంట్ అనిల్ రెడ్డి, సీనియర్ నాయకులు కొండల్ రెడ్డి, ఎన్ ఎస్ యు ఐ రాష్ట్ర కార్యదర్శి ప్రశాంత్, జిల్లా యూత్ కాంగ్రెస్ వైస్ ప్రెసిడెంట్ కృపాకర్, గజ్వేల్ అసెంబ్లీ వైస్ ప్రెసిడెంట్ కరుణాకర్ ,తూప్రాన్ యూత్ కాంగ్రెస్ ప్రెసిడెంట్ శశి భుసన్ రెడ్డి, మనోహరబాద్ మండల యూత్ కాంగ్రెస్ ప్రెసిడెంట్ నవీన్,యూత్ కాంగ్రెస్ నాయకులు దిరాజ్ రెడ్డి,జాని, ప్రవీణ్, ప్రేమ్ కుమార్,యాదగిరి, కన్నా యాదవ్, క్యసారం బాబా,మిస్బా, చింటు, సమీర్, సల్మాన్, ముకుంద రెడ్డి కృష్ణ రాజు నందకుమర్ రాజు ప్రభుదాస్ తదితరులు పాల్గొన్నారు.









**భారత న్యాయ వ్యవస్థలో మూడు కొత్త నేర చట్టాలు భారతీయ న్యాయ సంహిత (బీఎన్ఎస్), భారతీయ నాగరిక్ సురక్ష సంహిత (బీఎన్ఎస్ఎస్), భారతీయ సాక్ష్య అధినియం (బీఎస్) 2024 జులై 1 నుంచి అమల్లోకి వచ్చాయి. అప్పటి నుంచి జీరో ఎఫ్ఐఆర్ ప్రాధాన్యం సంతరించుకుంది. అంతకుముందు నుంచే జీరో ఎఫ్ఐఆర్ అనేది చట్టంలో ఉంది. కానీ, నూతన చట్టాలు అమల్లోకి వచ్చాక జీరో ఎఫ్ఐఆర్‌ను తప్పనిసరి చేశారు. దీంతో దీని గురించి సామాన్య ప్రజల్లో అవగాహన లేదు. దీనిపై సామాన్య ప్రజల్లో అవగాహన కల్పించేందుకు ......**

సిరి లీగల్ డెస్క్ అందిస్తున్న ప్రత్యేక కథనం

# జీరో ఎఫ్ఐఆర్ అంటే ఏమిటి




## జీరో ఎఫ్ఐఆర్ యొక్క నిర్వచనం, లక్షణాలు..

ఎవరిపైనైనా ఎవరైనా వ్యక్తి ఫిర్యాదు చేయాలనుకొంటే.. తన పరిధికి సంబంధించని ఏదైనా పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయవచ్చు. బాధితురాలి లేదా బాధితుడి ఫిర్యాదును స్వీకరించి దానిని సంబంధింత పోలీస్ స్టేషన్‌కు ట్రాన్స్‌ఫర్ చేసి.. అక్కడే దర్యాప్తు ప్రారంభిస్తారు. జీరో ఎఫ్ఐఆర్ అనేది నేరం జరిగిన ప్రదేశంతో సంబంధం లేకుండా, ఏ పోలీసు స్టేషన్‌లోనైనా ఫైల్ చేయగల ప్రథమ సమాచార నివేదిక (ఎఫ్ఐఆర్). సాధారణ ఎఫ్ఐఆర్ వలె కాకుండా, పోలీసు స్టేషన్ అధికార పరిధికి అనుగుణంగా నంబరు చేయబడుతుంది, జీరో ఎఫ్ఐఆర్‌కు '0' గుర్తు ఉంటుంది, ఇది ఇంకా నిర్దిష్ట అధికార పరిధికి కేటాయించబడలేదని సూచిస్తుంది. ఎఫ్ఐఆర్ నమోదు చేయబడిన తర్వాత, అది నేరం జరిగిన ప్రాంతంపై అధికార పరిధిని కలిగి ఉన్న తగిన పోలీసు స్టేషన్‌కు బదిలీ చేయబడుతుంది.

## జీరో ఎఫ్ఐఆర్ ఫైల్ చేసే ప్రక్రియ దశల వారీ విధానం.. ఫిర్యాదు చేయడం:

బాధితుడు లేదా ఫిర్యాదుదారు సమీపంలోని పోలీస్ స్టేషన్‌లో సమాచారాన్ని అందిస్తారు. లేదా ఫిర్యాదు చేస్తారు. పోలీసు అధికారి వ్రాతపూర్వకంగా సమాచారాన్ని నమోదు చేస్తారు.

## జీరో ఎఫ్ఐఆర్ నమోదు :

బాధితుడు, ఫిర్యాదుదారుడు నుంచి కంప్లైంట్‌ను స్వీకరించిన తర్వాత.. సాధారణ ఎఫ్ఐఆర్ నంబర్‌ను కేటాయించకుండా 'జీరో ఎఫ్ఐఆర్'గా నమోదు చేస్తారు. ఎఫ్ఐఆర్ తగిన అధికార పరిధికి బదిలీ చేయబడుతుందని సూచించడానికి '0'తో గుర్తు పెట్టబడుతుంది. సరిహద్దులతో సంబంధం లేకుండా, జీరో ఎఫ్ఐఆర్‌ని ఏదైనా పోలీసు స్టేషన్‌లో నమోదు చేయవచ్చు.

## సంబంధిత అధికార పరిధికి బదిలీ:

జీరో ఎఫ్ఐఆర్ తర్వాత నేరం జరిగిన ప్రాంతంపై అధికార పరిధిని కలిగి ఉన్న పోలీస్ స్టేషన్‌కు బదిలీ చేయబడుతుంది. విచారణలో జాప్యం జరగకుండా ఉండేలా ఈ బదిలీని వెంటనే చేపట్టాలి.జీరో ఎఫ్ఐఆర్ తగిన పోలీస్ స్టేషన్‌కు చేరిన తర్వాత, అది సాధారణ ఎఫ్ఐఆర్ నంబర్‌తో మళ్లీ నమోదు చేయబడుతుంది. దర్యాప్తు ప్రారంభమవుతుంది. దర్యాప్తు అధికారి కేసుకు కేటాయించబడతారు. సాక్ష్యాధారాల సేకరణ, సాక్షుల విచారణ, అనుమానితుల అరెస్టు వంటి దర్యాప్తు కోసం ప్రామాణిక విధానాలు అనుసరించబడతాయి. సాధారణ ఎఫ్ఐఆర్ నమోదు తర్వాత పోలీసు అధికారులు దర్యాప్తు ప్రక్రియ వీలైనంత త్వరగా ప్రారంభమయ్యేలా చూసుకోవాలి.

## ఫిర్యాదుదారు పాత్ర:

జీరో ఎఫ్ఐఆర్ ప్రక్రియలో ఫిర్యాదుదారు కీలక పాత్ర పోషిస్తాడు. ఎఫ్ఐఆర్ దాఖలు చేసే సమయంలో వారు పోలీసులకు ఖచ్చితమైన, సవివరమైన సమాచారాన్ని అందించామని నిర్ధారించుకోవాలి. ఎఫ్ఐఆర్ తగిన అధికార పరిధికి బదిలీ చేయబడిరదని, దర్యాప్తు పురోగతిలో ఉందని నిర్ధారించుకోవడానికి ఫిర్యాదుదారుడు పోలీసులను అనుసరించడం మంచిది.

**పోలీసుల బాధ్యతలు:** నేరం నివేదించబడినప్పుడు జీరో ఎఫ్ఐఆర్ నమోదు చేయడానికి పోలీసులు చట్టపరమైన బాధ్యతను కలిగి ఉంటారు. జీరో ఎఫ్ఐఆర్ నమోదు చేయడానికి నిరాకరిస్తే సంబంధిత పోలీసు అధికారులపై క్రమశిక్షణా చర్యలు తీసుకోవచ్చు. జీరో ఎఫ్ఐఆర్ నమోదు చేయాల్సిన బాధ్యత తప్పనిసరి విధి.

## ప్రయోజనాలు:

1. అధికార పరిధిలోని సమస్యల కారణంగా బాధితులు వెనక్కి వెళ్లే, ఆలస్యం అయ్యే పరిస్థితులను సున్నా ఎఫ్ఐఆర్ నిరోధిస్తుంది. తీవ్రమైన నేరాలు లేదా అత్యవసర పరిస్థితుల్లో వంటి వేగవంతమైన చర్య అవసరమైన సందర్భాల్లో ఇది చాలా ప్రయోజనకరం. లైంగిక వేధింపులు, గృహ హింస, ఇతర తీవ్రమైన నేరాల వంటి నేరాల బాధితులకు ఈ నిబంధన ప్రత్యేకంగా ప్రయోజనకరంగా ఉంటుంది. జీరో ఎఫ్ఐఆర్ అధికార పరిధితో సంబంధం లేకుండా ఏదైనా పోలీసు స్టేషన్‌లో ఫిర్యాదును నమోదు చేయడానికి అనుమతిస్తుంది, తద్వారా న్యాయాన్ని ఆలస్యం చేసే క్లిష్టమైన అడ్డంకిని తొలగిస్తుంది. అత్యాచారం, హత్య, ఇతర గుర్తించదగిన నేరాల వంటి తీవ్రమైన నేరాల బాధితులకు ఈ చట్టపరమైన నిబంధన చాలా కీలకమైనది.బాధితులకు సమస్య ఎదురైనప్పుడు సత్వర పరిష్కారానికి, ఫిర్యాదు చేయడానికి పోలీస్ స్టేషన్‌లో బాధి తులు ఫిర్యాదుచేసే అవకాశంకల్పిస్తున్నది.

2.జీరో ఎఫ్ఐఆర్‌ను సత్వర నమోదు చేయడం ద్వారా సాక్షులను భద్రపరచడంలో, బాధితులకు రక్షణ కల్పించడంలో సహాయపడుతుంది. జీరో ఎఫ్ఐఆర్ తీవ్రమైన నేరాలలో బాగా ఉపయోగపడుతుంది. పోలీసులు జీరో ఎఫ్ఐఆర్‌ను నమోదు చేసిన తర్వాత చట్టబద్ధంగా బాధ్యత వహించాల్సి ఉంటుంది. ఏదైనా పోలీసు స్టేషన్‌లో ఫిర్యాదులను తక్షణమే నమోదు చేయడానికి అనుమతించడం ద్వారా, జీరో ఎఫ్ఐఆర్ వివిధ అధికార పరిధిలో ఫిర్యాదులు ఎలా రికార్డ్ చేయబడుతున్నాయి. ప్రాసెస్ చేయబడతాయి అనే విషయంలో స్థిరత్వాన్ని కొనసాగించడంలో సహాయపడుతుంది.

## జీరో ఎఫ్ఐఆర్ యొక్క సవాళ్లు, విమర్శలు..

జీరో ఎఫ్ఐఆర్‌కు మద్దతు ఇచ్చే చట్టపరమైన ఫ్రేమ్‌వర్క్ ఉన్నప్పటికీ, దాని అమలులో అనేక సవాళ్లు ఉన్నాయి. జీరో ఎఫ్ఐఆర్ విధానం గురించి ప్రజలకు, పోలీసు అధికారులకు అవగాహన లేకపోవడం ఒక ప్రాథమిక సమస్య. చాలా మందిపోలీసు అధికారులు, ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాల్లో, ఈ నిబంధన గురించి తెలియదు. అవగాహన లేమి వల్ల కొంతమంది అధికార పరిధి సమస్యలను పేర్కొంటూ జీరో ఎఫ్ఐఆర్ నమోదు చేయడానికి నిరాకరించవచ్చు. బాధితుల హక్కులను పరిరక్షించడంలో, న్యాయాన్ని సకాలంలో పొందేలా చేయడంలో అవగాహన లేమితో నష్టం జరగవచ్చు. అంతేగాకుండా పోలీసు స్టేషన్ల మధ్య న్యాయపరమైన వివాదాలకు అవకాశం ఉండటం మరో సవాలు. కొన్ని సందర్భాల్లో, నేరం మరొక అధికార పరిధిలోకివస్తుందని భావించినట్లయితే, పోలీసు అధికారులు జీరో ఎఫ్ఐఆర్‌ని అంగీకరించడానికి ఇష్టపడరు. దీంతో ఎఫ్ఐఆర్ బదిలీ, తదుపరి విచారణలో జాప్యం జరిగే అవకాశం ఉంది. జీరో ఎఫ్ఐఆర్‌ను తగిన అధికార పరిధికి బదిలీ చేసే ప్రక్రియ కూడా పోలీసులకు పరిపాలనా భారాన్ని సృష్టిస్తుంది.

## విమర్శలు:

ఉదాహరణకు, వ్యక్తులు నేరుగా నేరంతో సంబంధం లేని అధికార పరిధిలో ఎఫ్ఐఆర్‌లను దాఖలు చేయవచ్చు, విచారణలోగందరగోళం,జాప్యానికిదారి తీస్తుంది.

## ప్రభుత్వాలు చేయాల్సిన పనులు శిక్షణ అవగాహన:

జీరో ఎఫ్ఐఆర్‌పై పోలీసు అధికారులు చట్టం ప్రకారం తమ బాధ్యతలను అర్థం చేసుకునేలా వారికి మెరుగైన శిక్షణ, అవగాహన కార్యక్రమాలు అవసరం. అంతే కాకుండా పౌరులకు దీనిపై అవగాహన కల్పించడానికి ప్రజా చైతన్య ప్రచారాలు కూడా అవసరం.జీరో ఎఫ్ఐఆర్ ప్రయోజనాలను పూర్తిగా గ్రహించేలా అవగాహన లేమి, పరిపాలనాపరమైన అడ్డంకులు సహా అమలులో ఉన్న సవాళ్లను ప్రభు త్వాలు పరిష్కరించాల్సిన అవసరం ఉంది.

## జీరో ఎఫ్ఐఆర్ యొక్క చారిత్రక నేపథ్యం,లీగల్ ఫౌండేషన్..

జీరో ఎఫ్ఐఆర్ ఉద్దేశ్యాన్ని క్రిమినల్ లా (సవరణ) చట్టం, 2013 ద్వారా అమలు చేస్తున్నారు. జస్టిస్ వర్మ కమిటీ నివేదిక ద్వారా ఈ నిబంధనను చట్టంలో ప్రవేశపెట్టారు. బాధితులు త్వరగా ఫిర్యాదు చేయడానికి వెసలుబాటు కల్పిస్తూ ఈ అవకాశం కల్పించారు. జీరో ఎఫ్ఐఆర్ భావన భారతీయ నేర న్యాయ వ్యవస్థలో గణనీయమైన పురోగతి. నేరాలను సకాలంలో నమోదు చేయడం, దర్యాప్తు ప్రక్రియను వేగవంతం చేయడం దీని లక్ష్యం. లలితా కుమారి కేసుతో పాటు , సత్వీందర్ కౌర్ వర్సెస్ స్టేట్ (1999) లో ఢల్లీ హైకోర్టు, సంఘటన జరిగిన ప్రదేశం నుండి మాత్రమే కాకుండా, ఏ ప్రదేశం నుండి అయినా బాధితులు వారి స్థానంతో సంబంధం లేకుండా తన ఫిర్యాదు చేసే హక్కు ఒక మహిళకు ఉందని తీర్పునిచ్చింది. ఈ తీర్పు జీరో ఎఫ్ఐఆర్ వెనుక ఉన్న సూత్రాలను మరింత బలపరిచింది.

## జస్టిస్ వర్మ కమిటీ సిఫార్సులు..

ఫిర్యాదులను దాఖలు చేయడంలో బాధితులు ఎదుర్కొంటున్న అవరోధాలను గుర్తించిన జస్టిస్ వర్మ కమిటీ, ముఖ్యంగా లైంగిక హింస కేసుల్లో, ఎఫ్ఐఆర్‌లను తక్షణమే ఎటువంటి అధికార పరిమితులు లేకుండా నమోదు చేయాలని సిఫార్సు చేసింది. న్యాయపరిధి సమస్యల కారణంగా బాధితులు పోలీసు స్టేషన్‌ల నుండి వెనుదిరగకుండా నిరోధించడం హేతుబద్ధమైనది, దీని ఫలితంగా దర్యాప్తు, బాధితుడి భద్రతకు రాజీ పడే ఆలస్యం తరచుగా జరుగుతుంది.

## గతంలో నమోదైన జీరో ఎఫ్ఐఆర్‌పై కేసులు...

### నిర్భయ కేసు (2012):

నిర్భయ గ్యాంగ్ రేప్ కేసు భారతదేశంలో జీరో ఎఫ్ఐఆర్ ప్రవేశపెట్టడానికి ఉత్ప్రేరకం. ఎఫ్ఐఆర్ నమోదు చేయడంలో జాప్యం మరియు తదుపరి విచారణ, న్యాయపరిధితో సంబంధం లేకుండా బాధితులు వెంటనే నేరాలను నివేదించడానికి అనుమతించే చట్టపరమైన యంత్రాంగం యొక్క అవసరాన్ని హైలైట్ చేసింది.

### కథువా రేప్ కేసు (2018):

కథువా అత్యాచారం కేసులో, అధికార పరిధి వివాదాల కారణంగా ఎఫ్ఐఆర్ నమోదు చేయడంలో బాధితురాలి కుటుంబం గణనీయమైన సవాళ్లను ఎదుర్కొంది. తొలుత ఎఫ్ఐఆర్ నమోదు చేసేందుకు పోలీసులు నిరాకరి చడంతో విచారణలో జాప్యం నెలకొంది. తీవ్రమైన నేరాల బాధితులు అనవసర జాప్యం లేకుండా న్యాయం పొందేలా జీరో ఎఫ్ఐఆర్‌ను సమర్థవంతంగా అమలు చేయాల్సిన అవసరాన్ని ఈ కేసు నొక్కి చెప్పింది.

### దిశా రేప్ అండ్ మర్డర్ కేసు (2019):

తెలంగాణలో సంచలనం సృష్టించిన దిశా అత్యాచారం మరియు హత్య కేసులో, న్యాయపరిధిలోని సమస్యలను పేర్కొంటూ ఎఫ్ఐఆర్ నమోదు చేయడానికి పోలీసులు మొదట నిరాకరించారు. ఎఫ్ఐఆర్ నమోదు చేయడంలో జరిగిన ఈ జాప్యం ప్రజల ఆగ్రహానికి దారి తీసింది. బాధితులు నేరాలను తక్షణమే నివేదించగలరని నిర్ధారించడంలో జీరో ఎఫ్ఐఆర్ యొక్క ప్రాముఖ్యతను ఈ కేసు హైలైట్ చేసింది. ప్రజల నిరసనను అనుసరించి, పోలీసులు జీరో ఎఫ్ఐఆర్‌ను నమోదు చేశారు. ఆపై విచారణ కోసం తగిన అధికార పరిధికి బదిలీ చేశారు.



# సీజీఆర్ ఔన్నత్యం.. క్రీడాకారులకు ఆతిథ్యం

- గుమ్మడిదలలో రాష్ట్రస్థాయి క్రీడోత్సవాలు
- సిజిఆర్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఏర్పాట్లు..
- క్రీడాకారులను ప్రోత్సహించడమే ట్రస్టు ఉద్దేశ్యం







**గుమ్మడిదల, జనవరి 11(సిరి న్యూస్):** గుమ్మడిదల మండల కేంద్రమైన గుమ్మడిదలలో రాష్ట్ర స్థాయి క్రీడోత్సవాలు హోరా హోరీ పోరుల మధ్య సాగుతున్నాయి. జిల్లాలో క్రీడలకు పెట్టింది పేరుగా ముందుగా వచ్చేది గుమ్మడిదల. దాదాపు పది సంవత్సరాల తర్వాత మండల కేంద్రమైన గుమ్మడిదలలో క్రీడోత్సవాలకు సిజిఆర్ ట్రస్ట్ ఆతిథ్యం ఇచ్చింది. క్రీడోత్సవాలకు వచ్చిన క్రీడాకారులకు భోజన వసతి తో పాటు ఇలాంటి ఇబ్బందులు రాకుండా ట్రస్ట్ తగు చర్యలు తీసుకుంటున్నారు. 30 వాలీబాల్ , 32 కబడ్డీ టీలు వచ్చాయి. గ్రామంలో క్రీడోత్సవాలతో పండుగ వాతావరణం నెలకొన్నది. గ్రామ ప్రజలంతా ఎంతో ఉత్సాహంగా క్రీడోత్సవాలను తిలకిస్తున్నారు. హెడ్ లైట్స్ మధ్య రాత్రి సమయంలో కూడా క్రీడలను నిర్వహిస్తున్నారు.

## ప్రతిఒక్కరూ క్రీడల పట్ల ఆసక్తి పెంచుకోవాలి : అడిషనల్ ఎస్పీ సంజీవరావు

శనివారం సీజీఆర్ ట్రస్ట్ ఆధ్వర్యంలో జరుగుతున్న రాష్ట్రస్థాయి క్రీడోత్సవాలలో పాల్గొని క్రీడాకారులను పరిచయం చేసుకున్న అనంతరం ఆయన మాట్లాడుతూ.. యువత చెడు వ్యసనాలకు బానిసలు కాకుండా ఉండాలని ప్రతి ఒక్కరూ క్రీడల పట్ల ఆసక్తి పెంచుకోవాలని అన్నారు. గ్రామీణ స్థాయి నుండి క్రీడలలో నైపుణ్యం పెంచుకొని రాష్ట్రస్థాయి జాతీయ స్థాయికి చేరుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో సిజిఆర్ ట్రస్ట్ చైర్మన్ గోవర్ధన్ రెడ్డి, వైస్ చైర్మన్ నరేందర్ రెడ్డి, మాజీ సర్పంచ్ నరసింహారెడ్డి, మాజీ జెడ్పిటిసి కుమార్ గౌడ్, మాజీ ఉప సర్పంచ్ మొగులయ్య, పొన్నాల శ్రీనివాసరెడ్డి, సూర్యనారాయణ, కాళ్లకంటి రవీందర్ రెడ్డి ,కర్ణాకర్ గౌడ్, రాములురాములు గౌడ్ ,మల్లేష్ యాదవ్, ఆంజనేయులు యాదవ్, సదానంద రెడ్డి, రైతు సంఘం అధ్యక్షులు పోర్చుగారి మోహన్ రెడ్డి, వర్తక సంఘం అధ్యక్షులు సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.





## 25న ఎస్సీ వర్గీకరణపై జరిగే సమావేశాన్ని

# విజయవంతం చేయాలి



**రామాయంపేట జనవరి11(సిరి న్యూస్** మెదక్ జిల్లా రామాయంపేట పట్టణంలో ఈనెల 25వ తేది నాడు ఎమ్మార్పీఎస్ రాష్ట్ర వ్యవస్థాపకులు మంద కృష్ణమాదిగ ఎస్సీ వర్గీకరణ విషయంలో జిల్లా స్థాయి సమావేశం నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఈ సమావేశం ఏ విధంగా విజయవంతం చేయాలనే దాని కోసం శనివారం రామాయంపేట పట్టణంలో మాదిగ ఉపకులాల నాయకుల కార్యకర్తల ఆధ్వర్యంలో రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించడం జరిగిందని పేర్కొన్నారు. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా జాతీయ నాయకులు మాసాయిపేట యాదగిరి మాదిగ హాజరై మాట్లాడడం జరిగిందన్నారు. ఈ సమావేశానికి జిల్లాలోని మాదిగ ఉపకులాల నాయకులు ఉమ్మడి రామాయంపేట,నిజాంపేట మండలాల రాజకీయ నాయకులు మాదిగ ఉప కులాల నాయకులు హాజరై ఈ సమావేశాన్ని విజయవంతం చేయాలని వారు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు పాతూరి రాజు మాదిగ, ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు లద్ద నర్సింలు మాదిగ,ఎంఎస్పి జిల్లా అధ్యక్షుడు మిస్సన్నగల్ల మురళి మాదిగ, ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు మల్యాల కిషన్ మాదిగ,ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షుడు చెట్లపల్లి యాదగిరి మాదిగ, ఎమ్మార్పీఎస్ అధికార ప్రతినిధి ఎన్ యల్ డి సుధాకర్ ఎమ్మార్పీఎస్ జిల్లా ఉపాధ్యక్షుడు అస్త్రగల్ల బాలరాజు మాదిగ నిజాంపేట మండల ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు కొమ్మాట సుధాకర్ మాదిగ మిద్య శాంతి కుమార్ బొర్ర అనిల్ కుమార్ కౌన్సిలర్ విహెచ్పిఎస్ నాయకులు గంగాపురం సంజు మాదిగ ఏకే రాజు మాదిగ మాదిగ జేఏసీ నాయకులు కర్రె రమేష్ మాదిగ ఎమ్మార్పీఎస్ కార్యకర్తలు పాల్గొన్నారు.

# మృతుల కుటుంబాలకు ఆర్థిక సాయం



**శివంపేట్ జనవరి 11( సిరి న్యూస్ )** శివంపేటలో ఇటీవల మృతిచెందిన కుటుంబాలకు సంఘసేవలకు పబ్బా మహేష్ గుప్త ఆర్థిక సహాయం చేశారు. శివంపేట్ మండల కేంద్రంలోని అల్లిపూర్ గ్రామానికి చెందిన పిట్ట నాగరాజు, కమ్మరి దుర్గా ప్రసాద్ ఇటీవల ప్రమాదవశాత్తు యాక్సిడెంట్‌లో మృతిచెందారు. వారి కుటుంబ సభ్యులను పరామర్శించి మహేష్ గుప్త రూ.10వేల చొప్పున రెండు కుటుంబాలకు ఆర్థిక సహాయం అందించారు. అదేవిధంగా చిన్న గొట్టిముక్కుల గ్రామానికి చెందిన పంబండ అగమయ్య ముదిరాజ్,గత కొన్నిరోజులుగా గుండె నొప్పితో బాధ పడుతూ మృతి చెందిన పరామర్శించి వారి కుటుంబానికి 5000 ఆర్థిక సాయం, నిత్యవసర సరుకులు అందజేశారు. అదే విధంగా చిన్న గొట్టిముక్కల గ్రామానికి చెందిన గుత్తి నర్సింలు జీవనోపాధికై చెన్నైకి వలస వెళ్లి కూలి పని చేసి తిరిగి వస్తుండగా ప్రమాదవశాత్తు రైలులో నుండి కిందపడి తీవ్ర గాయాలతో బాధపడుతున్న నర్సింహులుకు చికిత్స నిమిత్తం 5000 రూపాయలు అందజేశారు. గ్రామ మాజీ సర్పంచ్ బాలమణి నరేందర్, మాజీ ఎంపీటీసీ నర్సింగరావు, పాప య్య చారి యాదగిరిరావు శంకర్ గౌడ్, కిషన్ నాయక్ సాదు రాములు, పిట్ల శ్రీనివాస్ ,పిట్ల కుమార్, చింతకాయల యాదయ్య, గోపాల్, సాదు,శీను, అభి లాష్, దుబ్బ రాములు, మరియు పబ్బ మహేష్ గుప్తా యువసేన సభ్యులు పాల్గొన్నారు.

# అయోధ్య రామయ్య వార్షికోత్సవ ర్యాలీ

## ముఖ్యఅతిథిగా పాల్గొన్న కౌన్సిలర్ వి.చంద్రారెడ్డి

**జిన్నారం జనవరి 11 (సిరిన్యూస్)** బొల్లారం మున్సిపాలిటీ అయోధ్యలో రామ మందిరంలో బాల రాముడిని ప్రతిష్ఠించి ఏడాది పూర్తి చేసుకున్న సందర్భంగా మొదటి వార్షికోత్సవ వేడుకల'ను బొల్లారం మున్సిపాలిటీలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా హనుమాన్ ఆలయం నుంచి గాంధీ నగర్ రామ మందిరం వరకు పెద్ద ఎత్తున హిందూ ధర్మ ప్రచార సమితి సభ్యులు, యువకులు కాషాయ జెండాలతో భారీ ర్యాలీ నిర్వహించారు. ర్యాలీ కార్యక్రమంలో మున్సిపల్ కౌన్సిలర్ వి.చంద్రారెడ్డి ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ర్యాలీలో జై శ్రీరామ్ నినాదాలతో వీధులన్నీ దద్దరిల్లాయి. ర్యాలీ అనంతరం రామాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. కౌన్సిలర్ చంద్రారెడ్డి మాట్లాడుతూ... అయోధ్యలో బాలరాముడి ప్రాణ ప్రతిష్ట జరిగి తొలి వార్షికోత్సవాన్ని జరుపుకుంటున్న శుభ సందర్భంగా మున్సిపల్ ప్రజలకు, హిందువులకు శుభాకాంక్షలు తెలిపారు. రామ నామంతో సమస్త ప్రజలంతా సుఖ:సంతోషాలతో ఉండాలని ఆకాంక్షించారు.స్థానిక



నాయకులు సంపత్ రెడ్డి, దిననాథ్, రాజారామ్, శ్రీమన్నారాయణ, నరేందర్, రవితేజ, రోహిత్, మా అంభి మహిళా సేవా సమితి సభ్యులు, ఆటో యూనియన్ నాయకులు, యువకులు, ధర్మ ప్రచార సమితి సభ్యులు, స్థానికులు పాల్గొన్నారు.

## చక్రియాల గ్రామ అభివృద్ధికి ప్రత్యేక నిధులు మంజూరు చేయాలి

### మంత్రి దామోదర రాజనర్సింహను కోరిన ఆందోల్ కృష్ణ



**చౌటకుర్, జనవరి 11 (సిరి న్యూస్)** రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి దామోదర రాజనర్సింహను చౌటకూర్ మండలం చక్రియల గ్రామ మాజీ సర్పంచ్ రాష్ట్ర సర్పంచుల ఐక్యవేదిక వ్యవస్థాపక అధ్యక్షుడు కాంగ్రెస్ నేత ఆందోల్ కృష్ణ శనివారం బంజారాహిల్స్ లోని మంత్రుల నివాస ప్రాంగణంలో కలసి పుష్పగుచ్చం అందజేసి మకర సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపారు. చక్రియాల గ్రామ అభివృద్ధికి ప్రత్యేక నిధులు మంజూరు చేయాలని మంత్రి దామోదర రాజనర్సింహ ను ఆందోల్ కృష్ణ కోరారు. అనంత పద్మనాభ స్వామి ఆలయం వరకు సిమెంట్ రోడ్డు ఏర్పాటుకు ఇప్పటికే 20 లక్షలు నిధులను మంజూరు చేయడంతో పనులు కూడా పూర్తయ్యాయి అని మంత్రి దృష్టికి తీసుకెళ్లారు ఇటీవల శ్రీ లక్ష్మి పద్మనాభ స్వామి ఆలయ నూతన పాలకవర్గం ఏర్పాటు చేయడం పట్ల మంత్రి కి కృతజ్ఞతలు తెలిపారు ఆలయ సందర్శనకు రావాలని మంత్రి దామోదర రాజనర్సింహ కు ఆందోల్ కృష్ణ విజ్ఞప్తి చేశారు.

## క్రికెట్ టోర్నమెంట్‌ను ప్రారంభించిన పట్లోళ్ల సుధాకర్ రెడ్డి



**నారాయణఖేడ్ జనవరి 11 (సిరి న్యూస్)** నారాయణఖేడ్ మండల పరిధిలోని లింగపూర్ గ్రామంలో శనివారం క్రికెట్ టోర్నమెంట్ ను ప్రారంభించిన పట్లోళ్ల సుధాకర్ రెడ్డ, జిల్లా కాంగ్రెస్ నాయకులు అనంతరం వారు బ్యాట్ పట్టుకొని కొద్దిసేపు క్రికెట్ ఆడారు. లింగాపూర్ గ్రామప్రజలు యువకుడు పాల్గొన్నారు.

## పర్యావరణ కార్యకర్త పాలడుగు జ్ఞానేశ్వర్ కు భారత్ యువ పురస్కారం



**నారాయణఖేడ్ జనవరి 11 (సిరి న్యూస్)** సంగారెడ్డి జిల్లా నాగలిగిద్ద మండలం ముక్తాపూర్ గ్రామానికి చెందిన పర్యావరణ కార్యకర్త పాలడుగు జ్ఞానేశ్వర్ కి భారత్ యువ పురస్కారం వరించింది. జ్ఞానేశ్వర్ గత తొమ్మిది సంవత్సరాల నుండి పర్యావరణ పరిరక్షణకై సైకిల్ యాత్రలు పాదయాత్రలు మొక్కలు నాటడం పర్యావరణహిత కార్యక్రమాలు చేస్తూ ఇప్పటికి ఎన్నో అవార్డులు సొంతం చేసుకున్నారు. మరుమూల ప్రాంతమైన నారాయణఖేడ్ ప్రాంతం నుండి జాతీయ స్థాయిలో ఈ అవార్డు రావడం పట్ల గ్రామస్తులు అభినందించారు.

## దగ్ధమైన ఇండ్లను పరిశీలించిన ఎమ్మెల్యే సునీతా లక్ష్మారెడ్డి



**వెల్దుర్తి జనవరి 11 (సిరి న్యూస్ )** వెల్దుర్తి మండలం ధర్మారం గ్రామంలో విద్యుత్ షాక్ తో దగ్ధమైన ఇండ్లను పరిశీలించిన నర్సాపూర్ శాసనసభ్యురాలు వాకిటి సునీత లక్ష్మారెడ్డి. శుక్రవారం విద్యుత్ షాక్ తో దగ్ధమైన టాంట నవీన్ కుమార్, ప్రభాకర్ ఇండ్లను శనివారం పరిశీలించి ప్రమాదం ఎలా జరిగిందో తెలుసుకొని వారికి ఆర్థిక సాయం చేసి ఇందిరమ్మ ఇండ్లను ఇప్పిస్తానని వారికి చెప్పడం జరిగింది. ఈ కార్యక్రమంలో ధర్మారం మాజీ సర్పంచ్ శంకర్ రెడ్డి మాజీ జడ్పిటిసి సభ్యులు రమేష్ గౌడ్ వెల్దుర్తి ఎంపీటీసీ మోహన్ రెడ్డి బి ఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు భూపాల్ రెడ్డి పాల్గొన్నారు.

# సంక్రాంతికి ఊరెళ్తున్నారా.. జరజాగ్రత్త

- సంక్రాంతికి ఊరెళ్తున్నారా..జరజాగ్రత్త
- రామాయంపేట సిఐ వెంకటరాజా గౌడ్



**రామాయంపేట జనవరి 11 (సిరి న్యూస్)** సంక్రాంతి పండుగకు పిల్లలకు సెలవులుండటంతో చాలా మంది ప్రయాణాలు చేస్తారు. ఇదే అదనుగా దొంగలు చేతివాటం ప్రదర్శిస్తారు. ఊళ్లకు వెళ్ళే వారు అప్రమత్తంగా ఉండాలని, ముందస్తుగా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని రామయంపేట సర్కిల్ పరిధిలో ని సీఐ వెంకటరాజా గౌడ్ సూచించారు. సంక్రాంతి పండుగ దృష్ట్యా చోరీల నియంత్రణకు అన్ని చర్యలు చేపట్టామని, ప్రజలను కూడా అప్రమత్తం చేస్తున్నమన్నారు.రాత్రి వేళల్లో వీధుల్లో గస్తీ ఏర్పాటు చేస్తున్నామన్నారు.ఈ విషయంలో రామాయంపేట సర్కిల్ పరిధిలోని ప్రజలు కూడా జాగ్రత్తలు తీసుకోవాలని అన్నారు. సీఐ వెంకటరాజా గౌడ్ మాట్లాడుతూ ప్రజలు కూడా తమ కాలనీలో, ఇళ్లు, పరిసరాలలో సీసీ కెమెరాలు అమర్చుకోవాలని సూచించారు. ఊరువెళ్తున్నప్పుడు పక్కింటివారికి ఇంటి పరిసరాలను గమనించమని చెప్పాలి. విలువైన వస్తువులను స్కూటర్ డిక్కీల్లో,కారులలో పెట్టడం చేయరాదన్నారు. ఇళ్లకు తాళాలు వేసి ఊర్లకు వెళ్లేటప్పుడు చుట్టు పక్కల వారికి లేదా స్థానిక పోలీస్‌స్టేషన్‌కు సమాచారం అందించాలి. దూర ప్రాంతాలకు వెళ్లేవారు తమ ఇంటి చిరునామా,ఫోన్ నెంబర్‌ను సంబంధిత పోలీసు స్టేషన్ అధికారులకు తెలపాలి.దీంతో వారి వివరాలను రిజిస్టర్‌లో నమోదు చేసుకుని ఊర్లెళ్లిన వారి ఇళ్లపై నిఘాను ఏర్పాటు చేస్తామని వారు తెలిపారు. కొత్త వ్యక్తుల కదలికలపై 100 డయల్ లేదా రామాయంపేట సీఐ నెంబర్ 87126 57933. ఎస్సై నెంబర్ 9490617051. కు సమాచారం ఇవ్వాలని కోరారు.

# ప్రేమికుల అంత్యక్రియలు పూర్తి

**నారాయణఖేడ్, జనవరి 11 సిరి న్యూస్** సంగారెడ్డి జిల్లా మునిపల్లి మండలం బుస్సురెడ్డీ పల్లి గ్రామ శివారులోని హరిత రిసార్ట్ లో ఇద్దరు ప్రేమికులు అద్దెకు తీసుకున్న రూంలో ఫ్యాన్ కు ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకున్న విష యం తెలిసిందే.మునిపల్లి మండల పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని కేసు నమోదు చేసుకుని దర్యాప్తు ప్రారంభించి ఆత్మహత్య చేసుకున్న కర్పే ఉదయ్ కుమార్(21) మంగలి రోహిత (19) మృతదేహాలను పోస్టుమార్టం నిమిత్తం సంగారెడ్డి జిల్లా ప్రభుత్వ అసుపత్రికి తరలించగా శనివారం ఉదయం పోస్టుమార్టం పూర్తి చేసి రెండు మృతదేహాలను వారి కుటుంబ సభ్యులకు అప్పగించడం జరిగింది.ఒకే గ్రామానికి చెందిన కార్పే ఉదయ్ కుమార్, మంగలి రోహిత ఇలా మరణించడంతో గ్రామంలో విషాదఛాయలు అలుముకున్నాయి. ఎవరి సాంప్రదాయాల ప్రకారం వారి అంత్యక్రియలు నిర్వహించారు.




# ప్రభుత్వ ఉద్యోగి ఆత్మహత్య



**చేగుంట, జనవరి 11(సిరి న్యూస్)** మెదక్ జిల్లా చేగుంట మండల పరిదిలోని అనంతసాగర్ గ్రామానికి చెందిన మెండే సత్యనారాయణ వృత్తి రీత్యా ప్రభుత్వ ఉద్యోగి, సిద్దిపేట జిల్లా ములుగు మండల పిహెచ్ సి లో ఉద్యోగం చేస్తున్నారు అతనికి గత కొన్ని సంవత్సరాల నుండి చిట్టి సమస్యతో బాధపడుతున్నాడు, ఈరోజు నొప్పి భరించలేక రాత్రి ఇంట్లో ఉరి వేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడు, అతని భార్య ఫిర్యాదు మేరకు చేగుంట ఎస్ఐ శ్రీ చైతన్య కుమార్ రెడ్డి కేసు నమోదు చేసి శవాన్ని పోస్టుమార్టం నిమిత్తం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.

## నార్సింగి కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఆకుల శ్రీనివాస్ గౌడ్ అకాల మరణం



**చేగుంట, జనవరి 11(సిరి న్యూస్)** మెదక్ జిల్లా నార్సింగి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఆకుల శ్రీనివాస్ గౌడ్ (55)అకాల మరణం, గత కొన్ని సంవత్సరాలనుండి కాంగ్రెస్ పార్టీలో ఉండి పార్టీ బలోపేతానికి ఎంతో కృషి చేశారనిఅన్నారు, అంతక్రియలు రేపు నార్సింగి పట్టణ కేంద్రంలో జరుగుతాయని కుటుంబసభ్యులు తెలిపారు.

# వాహనాలను తనిఖీ చేస్తున్న పోలీసులు



**నారాయణఖేడ్ జనవరి 11 (సిరి న్యూస్)** నారాయణఖేడ్ పట్టణంలోని రాజీవ్ చౌరస్తా వద్ద పోలీసులు వాహనాలను తనిఖీ చేశారు.ఈ తనిఖీల్లో వాహనదారులను ఆపి వాహనాల ఆర్ సి, బుక్ డ్రైవింగ్ లైసెన్స్, హెల్మెట్ లేనివారికి ఫైన్ వేస్తూ కేసులు నమోదు చేస్తున్నారు. ఈ తనిఖీలలో నారాయణఖేడ్ ఎస్ ఐ రావుల శ్రీశైలం, ట్రైని ఎస్ ఐ ప్రేమ్ కుమార్, సిబ్బంది పాల్గొన్నారు.

# సంక్రాంతి పండుగకు గ్రామాలకు వెళ్ళిన జనం



**సంగారెడ్డి టౌన్, జనవరి 11 (సిరి న్యూస్)** ఈనెల 14న సంక్రాంతి పండుగను పురస్కరించుకుని హైదరాబాద్ నుండి నారాయణఖేడ్, జోగిపేట పిట్లం, ఇతర పట్టణాలకు వెళ్లే ప్రయాణికుల తో సంగారెడ్డి బస్టాండ్ ప్రయాణికులతో కిక్కిరిసి పోయింది. బస్సులో ప్రయాణికులు, కెపాసిటీకి మించి బస్సు దొరుకుతుందో లేదో అని తొందరలో బస్సు సీట్లకు మించి ప్రయాణం కొనసాగిస్తున్నారు. ప్రయాణికుల రద్దీని దృష్టిలో పెట్టుకొని, డిపో మేనేజర్ ఉపేందర్, దగ్గర ఉండి పర్యవేక్షిస్తున్నారు.

# రోడ్డు ప్రమాదంలో తండ్రి మృతి.. కుమారుడికి తీవ్ర గాయాలు..

**టాన్‌చెరు, జనవరి 11 సిరి న్యూస్:** స్కూటీని లారీ ఢీకొట్టిన ఘటనలో తండ్రి మృతి చెందగా కుమారునికి తీవ్ర గా యాలైన సంఘటన పటాన్చెరువు మం డలం బీడీఎల్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. సిఐ స్వామి గౌడ్ తెలి పిన వివరాల ప్రకారం... రంగారెడ్డి జిల్లా శంకర్ పల్లి క చెందిన అశోక్(45), తన కుమారుడు మని సంకిత్ (20) ఇరువు రు కలిసి స్కూటీపై పటాన్చెరు వైపు వస్తుండగా పటాన్చెరువు మండలం నందిగామ గ్రామ రహదారిపై ఎదు రుగా పటాన్చెరు వైపు నుండి శంకర్పల్లి వైపు వస్తున్న లారీ స్కూటీని ఢీకొట్టింది తీవ్ర గాయాలు అశోక్ (45) మృతి చెం దాడు. తీవ్రంగా గాయపడిన మనీ సంకి త్ ను చికిత్స కోసం ఆసుపత్రికి తరలిం చారు. మృతి చెందిన అశోక్ మృతదేహాన్ని పోస్టుమార్టం కో సం పటాన్చెరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

Siridaily.com
siridailynews@gmail.com
తెలుగు డిజిటల్ న్యూస్
సిరి
....People Voice
మొదటిసారిగా ఉమ్మడి మెదక్ జిల్లా ప్రాధాన్యతగా ప్రారంభించిన డైలీ డిజిటల్ పత్రిక


ఫోన్ నెం : 99897 78881, 9697 88 99 22

# అల్ప్రాజోలం డ్రగ్ తయారీ ముఠా అరెస్టు

- రూ. 60 కోట్ల విలువ గల ఆల్ప్రాజోలం, ఆల్ప్రాజోలేతర ఆస్తులు గుర్తింపు
- పోలీసుల అదుపులో నిందితులు
- జిల్లా ఎస్పీ చెన్నూరి రూపేష్



**సంగారెడ్డి, జనవరి 11(సిరిన్యూస్)**: భారీ ఎత్తున అల్ప్రాజోలం డ్రగ్ తయారీ చేస్తున్న ముఠాను అరెస్టు చేసి పలువురిని రిమాండ్‌కు తరలించినట్లు సంగారెడ్డి జిల్లా ఎస్పీ చెన్నూరి రూపేష్ తెలిపారు. శనివారం ఆయన జిల్లా పోలీస్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వివరాలను వెల్లడించారు. నిందితుల నుండి లభించిన డ్రగ్స్, కూడబెట్టిన ఆస్తుల విలువ సుమారు రూ.60 కోట్లు ఉంటుందని చెప్పారు. ఎస్పీ మాట్లాడుతూ..గత నెల డిసెంబర్ 31న గుమ్మడిదల పోలీసు స్టేషన్‌లో నమోదైన కేసులో పరారీలో ఉన్న ప్రధాన నిందితుని కోసం దర్యాప్తు ప్రారంభించిన గుమ్మడిదల, సీసీయస్ పోలీసుల పరిశోధనలో పటాన్‌చెరు మండలం ముత్తంగి గ్రామానికి చెందిన సుధీర్ గౌడ్ అనే వ్యక్తి ప్రధాన నేరస్తునిగా గుర్తించినట్లు తెలిపారు. శుక్రవారం నాడు సుధీర్ గౌడ్ తన ఫోర్డ్ కారులో ముత్తంగి నుండి మెదక్ వెళ్తున్న ట్లుగా గుర్తించి, అతని వాహనాన్ని మంబాపూర్ గేటు వద్ద పట్టుకుని విచారించగా సుధీర్ గౌడ్ పై కేసులో తన నేరాన్ని అంగీకరించి, ప్రస్తుతం కూడా అల్ప్రాజోలంను అమ్మడానికి మెదక్ వెళుతున్నట్లు చెప్పినట్లు తెలిపారు. మెదక్ పట్టణం పిట్లంబేస్‌కు చెందిన సుధీర్‌గౌడ్ బతుకుదెరువు కోసం ముత్తంగి గ్రామంలో రియల్ ఎస్టేట్ వ్యాపారం చేసుకుంటున్నాడని, డబ్బు మీద అత్యాశతో సుధీర్‌గౌడ్ భార్య శ్రీవాణి, తమ్ముడు ప్రభుగౌడ్‌లు కమీషన్‌కు కల్లులో కలిపే నిషేధిత అల్ప్రాజోలం మత్తు మందును అమ్మడానికి 2017లో కానుకుంట గ్రామానికి చెందిన విశాల్‌గౌడ్ అనే వ్యక్తితో పరిచయం పెంచుకున్నట్లు తెలిపారు. అతని నుండి అల్ప్రాజోలం తీసుకొని అమ్మేవారు. 2020 లో గుమ్మడిదలకు చెందిన సాయిగౌడ్ అనే వ్యక్తిని పరిచయం చేసుకుని అతని నుండి అల్ప్రాజోలం కొని అమ్మేవాళ్ళని తెలిపారు. ఆ తరువాత విశాల్ గౌడ్ ముత్తంగికి చెందిన బీశ్వేశ్వర్ సింగ్ ను పరిచయం చేయగా, అప్పటి నుండి వీరందరూ కలిసి ఈ నిషేదిత అల్ప్రాజోలం వ్యాపారం చేస్తూ.. కమిషన్ ద్వారా వచ్చే డబ్బులు సరిపోక, అట్టి వ్యాపారంలో అధిక లాభాలను చూసి, సొంతంగా వ్యాపారం చేయాలని నిర్ణయించుకొని బీశ్వేశ్వర్ సింగ్ కు అల్ప్రాజోలంను తయారు చేసే పద్దతి తెలుసని సొంతంగా అల్ప్రాజోలంను తయారు చేసి అధిక డబ్బులు సంపాదించవచ్చని 2023లో హైదరాబాద్ శివారులోని అబ్దుల్లాపూర్ మేట్ మండలం బాచారం గ్రామ శివారులోని సర్వే నెంబర్ 39 గల లక్ష్మణ్‌గౌడ్‌కు చెందిన సాయి ప్రియ కెమికల్స్ కంపెనీని కొనాలని నిర్ణయించుకున్నట్లు తెలిపారు. ముత్తంగికి చెందిన రియల్ ఎస్టేట్ వ్యాపారి అయిన రాజేశ్వర్ శర్మను బీశ్వేశ్వర్ సింగ్ పరిచయం చేయగా ముగ్గురు కలసి 2023 మే నెలలో లక్ష్మణ్ గౌడ్ కంపనీని కొనుగోలు చేసి, ఆ కంపెనీలో నిషేదిత అల్ప్రాజోలంను తయారు చేసే మిషనరీని ఏర్పాటు చేసుకున్నట్లు తెలిపారు. సుధీర్ గౌడ్ డ్రైవరు బోడ శశి కుమార్ సహాయంతో అల్ప్రాజోలం తయారీకి కావాల్సిన ముడి పదార్దాలను కొనుగోలు చేసి, ఒక బ్యాచ్-50 కిలోల చొప్పున, నెలకు 1-2 బ్యాచ్ ల అల్ప్రాజోలంను తయారు చేసి కేజి 4 లక్షల చొప్పున హైద్రాబాద్, సంగారెడ్డి, మెదక్, సిద్దిపేట, కామారెడ్డి జిల్లాలలో అమ్మి అధిక డబ్బును సంపాదించేవారని వివరించారు. ఈ ముఠాను చాకచక్యంగా పట్టుకొని వారి వద్ద సుమారు రూ.60 కోట్ల విలువైన ఆల్ఫాజోలం మత్తు మందుతో పాటు ఆల్ఫాజోలేతర ఆస్తులను సీజ్ చేసినట్లు తెలిపారు. నిందితులైన గిర్మగౌని సుధీర్, బిశ్వేశ్వర్‌సింగ్, రాజేశ్వర్‌శర్మ, గిర్మగౌని శ్రీవాణి, బోడ శశికుమార్‌లను రిమాండ్‌కు తరలించనున్నట్లు తెలిపారు. వీరినుండి 740 గ్రాముల ఆల్ఫాజోలం, 3 కార్లు, ఆరు సెల్‌ఫోన్లు స్వాధీనం చేసుకోగా వీరివద్ద రూ.60 కోట్ల విలువ గల ఆస్తులు గుర్తించినట్లు తెలిపారు. గిర్మగౌని ప్రభు గౌడ్, వట్‌పల్లి సంగమేశ్వర్‌గౌడ్, విశాల్‌గౌడ్, సాయిగౌడ్, శ్రీకాంత్, మంగ శ్రీనివాస్‌గౌడ్, తొగిట రాజశేఖర్, సుధాకర్ అనే నిందితులు పరారీలో ఉన్నట్లు చెప్పారు. కలాలి అశోక్‌గౌడ్, లింగన్నగారి నారాయణమూర్తి గౌడ్, డాలరి సాయిలును జుడిషియల్ రిమాండ్‌కు తరలించినట్లు తెలిపారు.

### మత్తుకు బానిస కావొద్దు...: జిల్లా ఎస్పీ రూపేష్

ఆల్ప్రాజోలం కలిపిన కల్లు స్లో పాయిజన్ వంటిదని, అనేక మంది యువకులు, విద్యార్థులు డ్రగ్స్, గంజాయిలాంటి మాదకద్రవ్యాలకు అలవాటు పడి, వివిధ రకాల నేరాలు చేయడం జరుగుతుందని జిల్లా ఎస్పీ చెన్నూరి రూపేష్ తెలిపారు. ఈ డ్రగ్ మహమ్మారి మత్తులో అనేక మంది విద్యార్థులు తమ భవిష్యత్తును పాడు చేసుకుంటున్నారని, వారిని నమ్మిన అనేక కుటుంబాలు రోడ్డున పడుతున్నాయని వాపోయారు. యువత, విద్యార్థులు డ్రగ్స్ బారిన పడవద్దని కోరారు. ఏదైనా అనుమానిత, రహస్య కార్యకలాపాలు జరుగుతున్నట్లు గుర్తించినట్లైతే వెంటనే జిల్లా పోలీసులకు ఎస్‌నాబ్ నెంబర్ 8712656777 కు సమాచారం అందించాలని సూచించారు. జిల్లాను డ్రగ్ ఫ్రీ జిల్లాగా మార్చడంలో ప్రజలు సహకరించాలని కోరారు. ఈ సందర్భంగా పటాన్‌చెరు డీయస్పి రవీందర్ రెడ్డి, సిసియస్ ఇన్స్పెక్టర్ శివ కుమార్, జిన్నారం ఇన్స్పెక్టర్ నయీముద్దీన్, గుమ్మడిదల ఎస్ఐ మహేశ్వర్ రెడ్డి, సిసియస్ ఎస్ఐ శ్రీకాంత్, సిబ్బందిని జిల్లా ఎస్పీ అభినందించారు.

## ఎవరీ సుధీర్‌గౌడ్?

- బతుకుదెరువు కోసం వచ్చి కోట్లకు అధిపతి..
- క్రిమినల్ వెబ్ సిరీస్ తరహాలో సాగిన దందా

బతుకుతెరువు కోసం ఇతర రాష్ట్రం నుంచి వలస వచ్చిన ఒక సాధారణ ఎలక్ట్రిషన్ నాలుగు సంవత్సరాలలో కోట్లకి అధిపతి అయ్యాడు. యూట్యూబ్ పుణ్యమా అని ఏకంగా ఒక కంపెనీని ప్రారంభించి తన సామ్రాజ్యాన్ని విస్తరించాడు.అతడు వీడియోలు చేసి.. వ్యూవర్‌షిప్‌తో కోటీశ్వరుడు అయ్యాడనుకుంటే పప్పులో కాలేసినట్టే.. అసలు ఏం జరిగింది.. అతడు ఆ డబ్బు ఎలా సంపాదించాడు.. ఎలాంటి కంపెనీని ప్రారంభించాడు.. క్రిమినల్ వెబ్ సిరీస్ తరహాలో సాగిన దందా వివరాలు ఇలావున్నాయి. ముత్తంగి గ్రామానికి వలస వచ్చి బతుకుతున్న సుధీర్‌గౌడ్ మత్తు పదార్థాల అమ్మకాల దందా ప్రారంభించాడు. అధికంగా డబ్బు సంపాదించాలని మరికొంత మందితో కలిసి వ్యాపారం సాగించాడు. అయినా అతని ఆశ చావక ఏకంగా అల్ఫాజోలం తయారు చేసే కంపెనీని ఏర్పాటు చేసి సుమారు రూ.60 కోట్ల విలువైన ఆస్తులను కూడగట్టాడు. ఇతని మాయలో పడి మరికొంత మంది ఈ దందాలో పాలుపంచుకోవడంతో చివరికి సుధీర్‌గౌడ్‌తో పాటు వారు కూడా టకటాల పాలవక తప్పలేదు. పోలీసులు సుధీర్‌గౌడ్ కార్యకలాపాలపై ఆరా తీయడమే కాకుండా మరింత లోతుగా దర్యాప్తు చేస్తే మరిన్ని విషయాలు వెలుగులోకి వస్తాయని భావిస్తున్నారు.

# యువతకు స్వామి వివేకానంద స్ఫూర్తిదాయకం

- జాతీయ యువజన దినోత్సవం (వివేకానంద జయంతి)
- గుమ్మడిదలలోనూతన విగ్రహ ఆవిష్కరణ

**సిరి న్యూస్ /గుమ్మడిదల :** సమస్త శక్తి మీలోనే ఉంది... అసమర్థులని భావించకండి.. మీరు ఏమైనా చేయగలరు.. అన్నిటినీ సాధించగలరు.. ఈ దేశానికి మీరు భవిష్యత్తు.. రండి లేచి రండి నిలబడండి... అంటూ స్ఫూర్తివంతమైన ప్రసంగాలతో యువతను ఆయన మేలకుల్పారు భారతదేశం అందించిన గొప్ప వ్యక్తుల్లో ఆయన ముందు వరుసలో ఉంటారు యువతను ఉత్తేజపరిచిన వారిలోనూ ఆయన అగ్రగన్యుడు ఆ మహా మనిషిని స్వామి వివేకానందుడు ఆయన జన్మదినం సందర్భంగా జనవరి 12న జాతీయ యువజన దినోత్సవం గా ప్రభుత్వం ప్రకటించింది పట్టుదల ఆత్మ విశ్వాసం సంకల్పం అనేవి మానవ జీవితంలో వెలుగులు నింపుతాయని స్వామి వివేకానంద బోధించాడు రామకృష్ణ పరమహంసకు ప్రియ శిష్యుడు వివేకానందుడు. తన గురువు పేరిట రామకృష్ణ మిషన్ ను స్థాపించాడు. స్వామి వివేకానంద కలకత్తాలో 1863 జనవరి 12వ తేదీన భువనేశ్వరి దేవి విశ్వనాథ దత్త దంపతులకు జన్మించాడు ఆయన అసలు పేరు నరేంద్ర నాథ్ అందరూ ఆయనను నరేన్ అని పిలుచేవారు చిన్ననాటి నుండి ధైర్యం పేదలపై సానుభూతి సాధువుల ఆకర్షణ వంటి లక్షణాలు ఆయనకు అలబడ్డాయి. 1893 సెప్టెంబర్ 11 అమెరికాలోని చికాగో మహానగరంలో నిర్వహించిన సర్వమత సమ్మేళనంలో భారత దేశ కీర్తి ప్రతిష్టలను ప్రపంచానికి చాటి చెప్పాడు ఆయన 39 సంవత్సరాల యవ్వనంలో ఉండగానే మరణించాడు. చిన్న వయసులోనే వందేళ్ళకు సరిపడా పనులను చేయగలిగాడు. భారత దేశ విశిష్టతను హిందూ సంస్కృతి గొప్పదనాన్ని వివరించాడు. భారతీయ సంస్కృతి వారసత్వాలను కాపాడుకుంటూనే నవ్యమైన సమాజం కోసం కృషి చేయాలని యువత పిలుపునిచ్చారు. స్వార్థాన్ని వీడి దేశ సమాజం కోసం నడుం బిగించాలని యువత సైనికుల తన వెంట నడవాలని సూచించారు.

### వివేకానందుని విగ్రహావిష్కరణ

మండల కేంద్రమైన గుమ్మడిదలలోని ప్రాథమిక పాఠశాల ముందు వివేకానందుని జయంతి సందర్భంగా సిజిఆర్ ట్రస్ట్ ఆధ్వర్యంలో నూతన వివేకనందుని విగ్రహాన్ని ఏర్పాటు చేస్తున్నారు. ఈ విగ్రహావిష్కరణ కార్యక్రమానికి అందరూ హాజరై విజయవంతం చేయాలని సి జి ఆర్ ట్రస్ట్ చైర్మన్ గోవర్ధన్ రెడ్డి కోరారు.



# ప్రాణాలు తీసిన ఈత సరదా!



**సిద్దిపేట ప్రతినిధి, జనవరి 11(సిరిన్యూస్)**ః సెల్ఫీ మోజు ఐదుగురి యువకుల ప్రాణాలను నీట ముంచింది.. మృతుల కుటుంబాల్లో తీరని విషాదాన్ని నింపింది..చనిపోయిన వారిలో ఇద్దరు మినహా.. ముగ్గురు మైనర్లు కావడం గమనార్హం. ఈ ఘటన సిద్దిపేట జిల్లా మర్కూక్ మండలంలో ఉన్న కొండపోచమ్మ డ్యాంలో శనివారం చోటు చేసుకుంది. ఈ ఘటనలో ఐదుగురు మృతి చెందగా, ఇద్దరు ప్రాణాలతో బయటపడ్డారు. వివరాల్లోకి వెళ్తే..సికింద్రాబాద్ లోని ముషీరాబాద్ కు చెందిన ఫోటోగ్రాఫర్ ధనుష్( 20 ), ధనుష్ సోదరుడైన లోహిత్(17), కవాడిగూడకు చెందిన చీకట్ల దినేశ్వర్( 17 ), సాహిల్(19), ఖైరతాబాద్ చింతల్ బస్తీకి చెందిన జతిన్ (17)తో పాటు ముషీరాబాద్ రాంనగర్ కు చెందిన కొామారి మృగాంక్, ముషీరాబాద్ కు చెందిన ఎండి.ఇబ్రహీం నాలుగు ద్విచక్ర వాహనాలపై శనివారం కొండపోచమ్మ రిజర్వాయర్ కు వచ్చారు . ఈత కోసమని రిజర్వాయర్లోకి దిగారు. మొదట వారంతా ఒకరి చేతులను ఒకరు పట్టుకొని సెల్ఫీలు దిగాలన్న ఉత్సాహంతో నీటి లోపలికి దిగారు. వారంతా సెల్ఫీలు తీసుకుంటున్న క్రమంలో పట్టుతప్పి నీటిలోకి జారుకున్నారు. అనూహ్యంగా జరిగిన ఈ పరిణామంతో ధనుష్, లోహిత్, దినేశ్వర్, సాహిల్, జతిన్ అనే యువకులు నీటిలో పూర్తిగా మునిగి గల్లంతు కాగా మృగాంక్, ఇబ్రహీం అనే యువకులు మాత్రం ఈదుకుంటూ బయటకు వచ్చారు. దీంతో ఇద్దరు సురక్షితంగా ప్రాణాలతో బయటపడగలిగారు. నీటిలో మునిగిపోతూ ఆ యువకులు ఆహాకారాలు చేస్తున్నప్పటికీ వారి రోదన అరణ్య రోదనగానే మిగిలింది. మరో ఇద్దరి యువకులు వారిని రక్షించే ప్రయత్నం చేయలేక ప్రాణాలతో బయటపడేందుకు ఈదుతూ బయట వచ్చారు. డ్యాంపైన దూరంగా ఉన్న ఒకరిద్దరు పోలీసులకు సమాచారం అందగానే ఘటనా స్థలానికి చేరుకొని ఉన్నతాధికారులకు సమాచారం చేరవేశారు. వెంటనే గజ్వేల్ ఏసీపీ పురుషోత్తంరెడ్డి ఆధ్వర్యంలో ములుగు, మర్కూక్ పోలీసులు సంఘటన స్థలానికి వెళ్లి గల్లంతైన వారిని బయటకు తీసేందుకు ప్రయత్నాలు చేశారు. సంఘటన స్థలానికి చేరుకున్న సిద్దిపేట పోలీస్ కమిషనర్ అనురాధ పరిస్థితిని సమీక్షించారు. గల్లంతై మృతిచెందిన ఐదుగురు యువకుల మృతదేహాలను రిజర్వాయర్ నుంచి బయటకు తీసేందుకు గజఈతగాళ్లతో గాలింపు చర్యలను ముమ్మరం చేశారు. మృతుల కుటుంబాలకు సమాచారం చేరవేశారు. శనివారం రాత్రి వరకు ఐదుగురి మృత దేహాలను వెలికి తీశారు.



### మిన్నంటిన కుటుంబీకుల రోధనలు..

యువకులు మృతి చెందిన విషయం తెలుసుకున్న కుటుంబీకులు రోధిస్తూ సంఘటనా స్థలానికి చేరుకున్నారు. వారి రోధనతో పలువురిని కలచివేసింది. రిజర్వాయర్ పరిధిలో అప్పుడప్పుడు ఇలాంటి ప్రమా దాలు జరుగుతున్న నేపథ్యంలో పోలీసులు రిజర్వాయర్ లోకి ఎవరూ రాకుండా తగిన జాగ్రత్తలు తీసుకుంటున్నారు. అయినప్పటికీ సుమారు తొమ్మిది కిలోమీటర్ల విశాలమున్న రిజర్వాయర్ కట్టపై పర్యవేక్షణ చేయడానికి కొద్ది మంది పోలీసులే ఉండటంతో ఇలాంటి సంఘటనలకు దారితీస్తోంది. పోలీసులు ఎంత వారించినా ఎక్కడో ఒకచోట కట్ట కింది వైపు నుంచి ఈత కోసం కొందరు యువకులు దిగుతూ ఉండటం ఇలాంటి ప్రమాదాలకు దారితీస్తుంది. ఇప్పటికైనా రిజర్వాయర్లో ప్రమాదాలు జరగకుండా బందోబస్తు పెంచాల్సిన అవసరం ఉందని పలువురు చెబుతున్నారు.

### సంతాపం వ్యక్తం చేసిన మంత్రి పొన్నం, ఎమ్మెల్యే హరీశ్ రావు

సిద్దిపేట జిల్లా మర్కూక్ మండలం కొండ పోచమ్మ సాగర్ లో జరిగిన దుర్ఘటనతో రాష్ట్ర రోడ్డు రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్ రావు తీవ్ర దిగ్భ్రాంతిని వ్యక్తం చేశారు. మంత్రి పొన్నం ప్రభాకర్ జిల్లా కలెక్టర్ మను చౌదరితో ఫోన్ లో మాట్లాడారు. సంఘటనపై ఎమ్మెల్యే హరీశ్ రావు సంతాపం వ్యక్తం చేశారు.

# అర్హులకు సంక్షేమం పథకాలు అందాలి

- **ఈనెల 20 వరకు అర్హుల జాబితా పూర్తి చేయాలి**
- **జిల్లా అధికారుల సమీక్షా సమావేశంలో కలెక్టర్ రాహుల్ రాజ్**

**మెదక్ ప్రతినిధి, జనవరి 11(సిరిన్యూస్)**ః ఇందిరమ్మ ఇండ్లు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రేషన్ కార్డుల జారీ, రైతు భరోసా పథకాలు జిల్లాలో పకడ్బందీగా అమలు చేసేందుకు జాబితా ప్రక్రియ వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ అధికారులను ఆదేశించారు. శనివారం నాడు సీఎం ఆదేశాల మేరకు జిల్లా అధికారులతో జిల్లాలో సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఇందిరమ్మ ఇండ్ల పథకం సర్వే జిల్లాలో 96% పూర్తి చేయడం జరిగిందని అర్హత గల నిజమైన లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇండ్ల పథకం పగడ్బందీగా అమలు చేసే దిశగా చర్యలు చేపట్టాలన్నారు. రైతుల సంక్షేమం, నిరుపేద కుటుంబాల అభివృద్ధి కోసం రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, ఇందిరమ్మ ఇండ్ల ప్యూరిఫికేషన్ ప్రక్రియను పారదర్శకంగా నిర్వహించాలని ఆదేశించారు. రైతు భరోసా పథకంలో అర్హులైన రైతుల వివరాలను క్షేత్రస్థాయిలో సమీక్షించి, లబ్ధిదారుల పేర్లను జాబితాలో చేర్చాలన్నారు. ప్యూరిఫీకేషన్ ప్రక్రియ ఈ నెల 16వ తేదీ నుంచి ప్రారంభించి 20వ తేదీ నాటికి పూర్తిచేయాలన్నారు. 21వ నుంచి 24వ తేదీ వరకు గ్రామ సభలు నిర్వహించి, తుది జాబితా ఆధారంగా లబ్ధిదారులను ఖరారు చేయాలన్నారు. ప్రతీ మండలాన్ని రెండు భాగాలుగా విభజించి, ప్రతి భాగానికి డిప్యూటీ తహసీల్దార్‌ను బాధ్యత వహించాలని సూచిస్తూ సరైన పద్ధతిలో సర్వేను పూర్తి చేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవోలు జయచంద్ర రెడ్డి ,రమాదేవి, మైపాల్ రెడ్డి, జడ్పీ సీఈఓ ఎల్లయ్య, డిఆర్డిఓ శ్రీనివాస్, డిపిఓ యాదయ్య, డిఎస్ఓ సురేష్, అగ్రికల్చర్ అధికారి వినయ్ ,హౌసింగ్ పిడి మాణిక్యం హౌసింగ్ డి ఈ లు, ఈ ఈ లు , ఎంపీడీవోలు, వ్యవసాయ శాఖ ఏడీలు, ఏవోలు తదితరులు పాల్గొన్నారు.



# ఓబన్న జీవితం ప్రతి ఒక్కరికీ గొప్ప ప్రేరణ

- **సంగారెడ్డి జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు**
- **కలెక్టరేట్‌లో ఘనంగా ఒడ్డె ఓబన్న జయంతి వేడుకలు**



**సంగారెడ్డి, జనవరి 11 ( సిరి న్యూస్ )** జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో బ్రిటిష్‌వారి నిరంకుశ పాలనకు వ్యతిరేకంగా పోరాడిన మహనీయ స్వాతంత్ర్య సమరయోధుడు ఒడ్డె ఓబన్న జయంతి వేడుకలు శనివారం కలెక్టరేట్ సమావేశ మందిరం లోఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు ముఖ్య అతిథి గా హాజరై ఒడ్డె ఓబన్న చిత్ర పటానికి పూల మాలవేసి ఘనంగా నివాళులు అర్పించి ,ఆయన సేవలను స్మరించుకున్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ క్రాంతి వల్లూరు మాట్లాడుతూ అందరికీ స్వేచ్ఛ, సమానత్వం, గౌరవం కల్పించాలనే ఆశయంతో పోరాడిన స్వాతంత్ర్య సమరయోధుడు ఒడ్డె ఓబన్న అని అన్నారు. స్వాతంత్ర్య సంగ్రామంలో ఒడ్డె ఓబన్న పాత్ర అత్యంత ప్రభావవంతమైందని గుర్తుచేశారు. నిరంకుశ బ్రిటిష్ పాలనను ఎదిరించి తన ప్రజల హక్కుల కోసం ఆత్మవిశ్వాసంతో పోరాడిన ఓబన్న వంటి నాయకుల జీవితం ప్రతి ఒక్కరికీ ఒక గొప్ప ప్రేరణ అని ఆమె అన్నారు. తన సామాజిక వర్గాన్ని గుర్తించి, వారికి గౌరవం తీసుకురావడానికి ఆయన కృషి చేశారని పేర్కొన్నారు. ఆయన జీవితం నుంచి అందరూ స్ఫూర్తి పొందాల్సిన అవసరం ఉందన్నారు . బలహీనవర్గాల హక్కుల కోసం ఆయన చేసిన కృషి గురించి యువతకు అవగాహన కల్పించాలని అన్నారు. విద్యార్థులకు ఒడ్డె ఓబన్న వంటి త్యాగధనుల త్యాగాలను తెలుసుకొని, దేశసేవకు అంకితమవ్వాలని పేర్కొన్నారు .బడుగు, బలహీనవర్గాల సంక్షేమానికి ప్రభుత్వం కట్టుబడి ఉందని, విద్య, ఉద్యోగాలు, ఉపాధి అవకాశాలను కల్పించడంలో కృషి చేస్తుందని కలెక్టర్ తెలిపారు .ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ చంద్రశేఖర్,సహాయ బి సి సంక్షేమాధికారి కె . భాగ్యలక్ష్మి , జిల్లా వడ్డెర సంఘం అధ్యక్షులు వరికుప్పల లింగయ్య , సంఘం నాయకులు పల్లపు అంజయ్య , వి ఏం ఎల్ చక్రవర్తి ,శ్రీనివాస్ , జైరాం ,ఆంజనేయులు ,వివిధ సంఘాలనాయకులు , సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఊరు విడిచిన ఊర పిచ్చుకలు!




- కనుమరుగైన ఆత్మీయ నేస్తాలు
- పల్లెల్లో వినిపించని కిచకిచలు
- మనుగడకు శాపంగా మారిన టెక్నాలజీ
- స్పందించకుంటే అంతరించిపోనున్న పక్షిజాతి

**(రామాయంపేట - సిరిన్యూస్)** శతాబ్దాల పాటు మనుషుల మధ్య తిరుగాడిన. పిచ్చుకలు నేడు అంతరించిపోతున్న పక్షిజాతుల జాబితాలో రేరిపోయాయి. పల్లెలు, పట్టణాలు అనే తేడా లేకుండా వెలుస్తున్న కాంక్రీట్ కట్టడాల కారణంగా పిచ్చుకల ఆవాసాలు చేదిరి పోతున్నాయి. ఇంటి చూర్లకు వరి కంకులు కట్టేవారు లేరు. ఇండ్ల ముందు గింజలు చల్లేవారు లేరు. ఎక్కడ ఎండుగులు, ధాన్యం, ఆరబోతులు,లేవు. కళ్ళం నుంచి నేరుగా ధాన్యం మిల్లులకే తప్ప ధాన్యం ఇండ్లకు రావడం లేదు. దీంతో జనావాసాల్లో పిచ్చుకలు ఆహార సమస్యను ఎదుర్కొంటున్నాయి. ఒకప్పుడు పల్లెల్లో గుడిసెలు మహా అయితే పెంకుటిల్లు ఉండేవి. వాటి చుట్టూ పెద్ద సంఖ్యలో చెట్లు సరే సరి. ప్రతి గ్రామం అడవిలో భాగంగా ఉన్నట్టుగా అంతా సహజంగా ఉండేదంటే అతిశయోక్తి కాదు. ముఖ్యంగా ఊర పిచ్చుకలు ఇంటి చూరులు, చేద బావులలోని దిగుడు మెట్లలో గూళ్లు కట్టుకొని రైతు కుటుంబాలు ఇంటి సూరులకు వరి, జొన్న కంకులు కడితే వాటిని పొడిచి పొడిచి తినేవి. అప్పట్లో ఏ ధాన్యం వచ్చిన ఇండ్ల ముందు రోజుల తరబడి ఆరబోసి ఉండేవారు. ఆ కాలమంతా పిచ్చుకలకు పండుగే. తెల్లారి నుంచి మొదలు పొద్దు గూట్లో పడే వరకు ఇంట్లో బయట పిచ్చుకల సందడే. ప్రస్తుతం పెంకుటిళ్ల స్థానంలో డాబాలు వెలుస్తున్నాయి.. ఇండ్ల నడుమ చెట్లు పెంచేవారు లేకుండా పోయారు. చేద బావుల స్థానంలో బోర్లు వేస్తున్నారు.

## పిచ్చుకలది విభిన్న జీవితం..

పిచ్చుకలు శ్రమైక జీవన సౌందర్యానికి ప్రతి రూపాలు. సదా జంటగా ఉంటాయి. ఎప్పటికీ జత వీడవు, తమ స్థాయికి మించి కష్టపడి గూడు నిర్మిస్తాయి. గిజిగాడి గూళ్లయితే అద్భుత ఇంజనీరింగ్ పరిజ్ఞానానికి మచ్చుతునక. తుమ్మ వాటి చెట్లకు ఒక్కో పోచను అల్లుతూ గూడును నిర్మించే తీరు అనన్య సామాన్యం. ఆడపిచ్చుక గుడ్లు పెడితే ఆహార సేకరణ బాధ్యతగా మగ పిచ్చుక చూసుకుంటుంది. 11 నుంచి 14 రోజుల తర్వాత పొదిగిన గుడ్లలోంచి పిల్లలు బయటకు వస్తాయి. ఈ సందర్భంగా తల్లులు పిల్లలకు ఆహారాన్ని తినిపించే తీరు మాతృత్వానికి ప్రతికగా నిలుస్తోంది. అలాంటి పిచ్చుకలను కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని పర్యావరణ ప్రేమికులు కోరుతున్నారు.


## రేడియేషన్ ప్రభావంతో...

ధాన్యపు గింజలను ఆహారంగా తీసుకునే పిచ్చుకలు జీవవైవిద్యంలో పర్యావరణ పరిరక్షణలో కీలకపాత్ర పోషిస్తాయి. ఆధునిక యాంత్రీకరణ పేరిట మానవాళి సాగిస్తున్న పర్యావరణ విధ్వంసం తద్వారా తలెత్తుతున్న కాలుష్యాన్ని తట్టుకోలేక చిన్నారి పిచ్చుకలు ప్రాణాలు కోల్పోతున్నాయి. విచ్చలవిడిగా వెలుస్తున్న సెల్ టవర్ల నుంచి వెలువడుతున్న రేడియేషన్ కారణంగా పక్షుల్లో సంతానోత్పత్తి తగ్గిపోతుంది. పతంగులు ఎగర వేసేందుకు ఉపయోగించే చైనా మాంజ పిచ్చుకల పాలిట మరణ శాసనంలా మారుతుంది. 2012లో హైదరాబాద్ కేంద్రంగా జరిగిన ప్రపంచ జీవ వైవిధ్య సదస్సులు ప్రపంచవ్యాప్తంగా సుమారు 26 రకాల పిచ్చుకలు ఉన్నట్లు పక్షి ప్రేమికులు పర్యావరణ వేత్తలు నివేదిక సమర్పించారు. వీటిలో 90 శాతం జాతులు అంతరించే ప్రమాదం ఎదుర్కొంటున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు.



## పొలాల్లోనూ ఇదే పరిస్థితి

జనవాసాలను ఆనుకొని పొలాలు చేను చిలకల్లో లెక్కలేనన్ని పిచ్చుక జాతులు ఉండేవి. వాటిలో గిజిగాళ్లు ప్రత్యేకమైనవి. ఇవి ప్రధానంగా తుమ్మ చెట్లకు పొడవాటి గూళ్లు కట్టుకొని నివసిస్తాయి. ప్రస్తుతం వీటి జాడలేదు. స్థానికంగా రకరకాల పేర్లలో పిలుచుకునే అనేక పిచ్చుకలు కనిపించకుండా పోతున్నాయి. పంటల్లో విచ్చలవిడి రసాయ నాలు పురుగుల మందుల వినియోగం ఫలితంగా పచ్చి కందులు ధాన్యం పురుగులు విపరీతమైన వాటిని తింటున్న పిచ్చుకలు కాలాగర్భంలో కలిసిపోతున్నాయి.



# ఆదర్శప్రాయుడు స్వామి వివేకానంద



- నవయుగ వైతాళికుడు

**సనాతన ధర్మ రక్షకుడు వివేకానంద**

**రామాయంపేట జనవరి 11 (సిరి న్యూస్)** విశ్వంలోని ధృవ తారలు నేలకు దిగివచ్చి ప్రపంచం నాగరికత నైతిక విలువలు అధోగతి పడుతున్నప్పుడు అవతార పురుషుల ఈ సమాజాన్ని సన్మార్గంలో సనాతనం వైపు మళ్లించి ఎలా వచ్చారో అలానే కొద్ది కాలంలోనే అదృశ్యమవుతారు. వారే విశ్వంతర సంస్కర్త మహా పురుషులవుతారు. పుట్టుకతోనే తమ ప్రతిభను ప్రకటించి ప్రపంచానికి జ్ఞాన బోధ చేయడమే కాకుండా పునర్నిర్మాణ ధర్మాన్ని ముందుకు నడిపించే రతాన్ని నిర్మించి దానిని ఎల్లవేళలా సంస్కరణలు జరిగే విధంగా శాశ్విత నిర్మాణాన్ని చేపట్టే ధర్మ యోగులు మహాయోగులు ఎందరో భారతదేశాన్ని ఉద్ధరించడమే కాకుండా ఇక్కడి నుంచే జగద్గురువుగా ప్రపంచానికి దిశా నిర్దేశం చేస్తారు. వారిలో ఎందరో గౌతమ బుద్ధుని మొదలుకొని ఆదిశంకరుడు అతి చిన్న వయసులోనే దేశం నలువైపులా సనాతన ధర్మ మఠాలను నిర్మించి ఇప్పటికీ భారతదేశంలో జ్ఞాన జ్యోతిని సనాతన ధర్మాన్ని ఉజ్వలంగా ప్రకటింప చేస్తున్నారు నవయుగంలో ప్రత్యర్థ్య నాగరికతలు భారతదేశంలో పెచ్చరెల్లి యువత ఆనాటి పాలకులు ప్రాత్యాతుల ముందు మోకరిల్లి అధమ మతాల వైపు పరిగెత్తుతూ సనాతన ధర్మాన్ని భారతీయ వైదిక జ్ఞాన యోగ విధానాలను విడనాడే సమయంలో ఒక ధ్రువతారగా బెంగాల్ రాష్ట్రంలో పుణ్య దంపతులకు అధిక సంతానంలో కూడా తాను ఒకరిగా జన్మించి ఒక మహాత్ముని గురువుగా తానే ఎంచుకొని అతని నుండి పొందిన బోధను జ్ఞానముగా మలిచి భారతీయ సనాతన వైదిక యోగా శాస్త్రముల అవపాసన పట్టిన అపర పరమేశ్వరుడు గా పేరుపొందిన నరేంద్రుడు అతడే వివేకానందుడిగా భారత సంస్కృతి పునర్నిర్మాణ కర్తగా ఆసేతు హిమాచలం పర్యటించి యువతను బలహీనులు కాకండి అనుకుంటే బలవంతులుగా ఎదుగుతారని ఉద్బోధతో పాటు దేశానికి కావాల్సిన యువత ఇనుప కండరాలు ఉక్కు నరాలు తో సామాజిక ధార్మిక సనాతన యుద్ధానికి సిద్ధం కావాలని పిలుపునిచ్చిన వివేకానందుడు ఒక మహాయోగి కాకుండా ఒక ప్రవక్తగా అతని మాట ఒక బ్రహ్మాస్త్రంగా ఆనాటి ప్రజలను ప్రభుత్వాలను శాసించింది ఆయన ఉద్బోధలు ఇక భారతదేశానికే కాకుండా ప్రపంచానికి అనుసరణీయ యోగంగా మారడం ఇప్పటికీ కూడా ప్రపంచంలో రామకృష్ణ మిషన్ ద్వారా అతని మార్గం అద్భుతమైన మార్గమని యుగాలు మారిన వివేకానందుని మార్గం ఆధ్యాత్మిక కథతో పాటు సామాజిక దేశభక్తి సర్వ మానవత్వ సౌభ్రాత్మక బోధనలు ఎల్లప్పుడు ఆర్చంద్ర తారార్కం కొనసాగుతూనే ఉన్నాయి కొన్ని సాగుతాయని కూడా మనం చెప్పగలం వివేకానందుని చిన్నప్పటి పేరు నరేంద్రుడు అధిక సంతానం కుటుంబంలో జన్మించి దారిదాన్ని కూడా అనుభవించిన ఆయన జ్ఞానాన్ని చిన్నతనం నుండే ప్రకాశించింది ఆయన ఏకసంతాగ్రహిగా ఒకేసారి చదవగానే పూర్తిగా దాన్ని మళ్ళీ చెప్పేవాడని ఆయన చరిత తెలుపుతుంది గ్రంథాలయంలో ప్రతిరోజు ఎన్నో గ్రంథాలను పుస్తకాలను అవపాసన పట్టేవాడు కానీ ఆయనకు దేవుడు ఉన్నాడని నమ్మకం ఏమాత్రం లేకపోయేది అందుకే ప్రతి వారితో వాదించేవాడు కానీ మహావిష్ణు అవతారంగా రామకృష్ణ పరమహంస అతనికి తారస పడ్డప్పుడు అలాగే వాదించాడు నీవు దేవుని చూపగలవా చూపితే నీ దగ్గర జీవితాంతం శిష్యరికం చేస్తానని అంటారు సరే నీకు చూపిస్తాను పానీ అతన్ని ఒక నదిలో నొక్కి పట్టి అలాగే ఉంచుతాడు అప్పుడు నరేంద్రుడు అమ్మో నేను చచ్చిపోతాను అన్నప్పుడు అతనిపై చావు ఏది చూపించు అంటాడు నీకు కనిపించని ఏవైనా లేవనడం తప్పని భగవంతుడు సాధన చేస్తే కనిపిస్తాడని తెలపడంతో రామకృష్ణునికి ప్రధాన శిష్యుడుగా మారడమే కాకుండా సనాతన ధర్మాన్ని పునర్ నిర్మించడానికి యువతలో దేశభక్తితో పాటు ఆధ్యాత్మికత భారత సనా ధర్మ రక్షణ కల్పించడానికి ఆయన దేశాటన చేయడంతో పాటు మహాశ్రేయుడు తిలక్కు కూడా కలిసిన అతని ద్వారా అనేక విషయాలను చర్చించాడు కానీ అదే సమయంలో అమెరికాలోని చికాగా నగరంలో సర్వమత సమ్మేళనం జరుగుతుందని అందులో పాల్గొని భారతీయ సనాతన ధర్మ ప్రచారం చేయాలని నిర్ణ ఎంచుకున్నాడు కానీ ఆ కాలంలో అమెరికా వెళ్లడం అంతా తేలిక కాదు ఎంత జ్ఞాని అయిన దరిద్రంతో పోరాడుతున్న నరేంద్రుడికి ఒక మహారాజు సాయంతో ఓడలో అమెరికా ప్రయాణమయ్యాడు ఆ సమావేశంలో చివరగా మాత్రమే వివేకానందునికి సమయం కొద్దిగా మాత్రమే కేటాయించారు కానీ ఆ కొద్ది సమయాన్ని ఆయన మాట్లాడిన మాటలకు కొన్ని గంటలు కూడా కేటాయించడం ఆయన యొక్క గంభీర ఉపన్యాసానికి ఉదాహరణ ఆయన వేదికను ఎక్కగానే ప్రపంచ సోదర సోదరీ నీలాల అంటూ మాట్లాడడంతో ఒక్కసారిగా సభలో కరతాల ధ్వనులు మిన్నంటాయి అంతేకాకుండా భారతదేశం ప్రతి ఒక్కరు ఆధ్యాత్మిక కర్త అని ఉద్బోధించారు గంగా యమున హిమాలయాల గురించి అద్భుతంగా వర్ణించారు వేదాలు ఉపనిషత్తులు యోగా శాస్త్రాల గురించి విస్తారంగా వివరించారు కొన్ని గంటల వరకు కూడా అతని ఉపన్యాసాన్ని వింటూ ప్రాచత్యులు అబ్బురపడమే కాకుండా అతనికి ఘన స్వాగతాళిచ్చారు అమెరికాలో అనేకమంది వారి ఇండ్లకు ఆహ్వానించి అతనితో జ్ఞాన బోధ పొందారు ఈ విధంగా వివేకానందుడు ప్రపంచానికి జ్ఞానబోధ ధర్మబోధ అందించడం యువతకు ప్రత్యేకంగా అనేక సూచనలతో పాటు మానవ సేవే మాదవ సేవయన్ని దరిద్ర నారాయణలను ఉదరించాలని యువత దేశభక్తితో పాటు వ్యాయమం చేసీ వీరులుగా ధ్యానం పొంది కర్మ వీరులుగా ఎదగాలని ఉద్దేశించారు కన్యాకుమారిలో ప్రత్యేక పాదములు నిర్వహించారు 38 సంవత్సరాల వయసులో సముద్రం మధ్యలో ధ్యానాన్ని నిర్వహిస్తూ పరమాత్మలో ఐక్యమయ్యారు ఆయన జన్మదినాన్ని యువజన ఉత్సవంగా భారత ప్రభుత్వం ప్రకటించి అనేక యువజన కార్యక్రమాలను చేపట్టడానికి వివేకానందుని బోధనలు మార్గాన్ని అనుసరించమని అంతరించాలని ప్రకటించింది.

Published by **Badhe Jayasree** on behalf of **Siri Media**. Published at Flat No. 104, Kapil Kausalya Apartment, Shilpa Cereny County Vencher, Near MBR Garden, Pothireddypally X Road, Sangareddy, Telangana State - 502201. Phone : **9697889922**. E-Mail : **siridailynews@gmail.com**.